www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
సోమవారం 17 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 287 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## లాలాపేట లో కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 16:** ఎంపీల్యాడ్స్ కింద చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆదర్శ్ నగర్, లాలాపేటలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 2 లో..



## ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు నేటితో రెండేళ్లు పూర్తి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 16:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతో రెండు సంవత్సరాల క్రితం మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి నుంచి ప్రారంభమైన భట్టి విక్రమార్క పాదయాత్ర జులై 2న ఖమ్మం నగరంలో ముగిసింది ,109 రోజులు పాటు 17 జిల్లాల్లో 36 నియోజకర్గాల మీదుగా సుమారు 700కు పైగా గ్రామాల మీదుగా, 1364 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రలో 100కు పైగా కార్నర్ మీటింగ్స్, మంచిర్యాల, జడ్చర్ల, ఖమ్మంలలో భారీ బహిరంగ సభలు జరిగాయి. మంచిర్యాల సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఖమ్మం బహిరంగ సభకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్యతిధులుగా హాజరయ్యారు. మరుమూల గ్రామాలు, కొండల్లో, అడవుల్లో నివాసముండే ఆదివాసులు గూడాలు, గిరిజన తాండాల ప్రజలను ఈ పాదయాత్రలో కలిసి వారికి బాధలను కష్టాలను తెలుసుకోవడం జరిగింది. ఈ పాదయాత్రలో ప్రధానంగా నీళ్ల, 2 లో..



# హైదరాబాద్ తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం



- సీఎం రేవంత్ రెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 16:** హైదరాబాద్‌తో సమంగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ఓరుగల్లు గొప్ప చైతన్యం కలిగిన ప్రాంతమని, తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి జిల్లా ప్రజలు, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ఎంతో కీలకమైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ. 6500 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం వరంగల్‌కు విమానాశ్రయం తెచ్చామని, కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శివునిపల్లి కేంద్రం నుంచి విర్చువల్‌గా ప్రారంభించారు. రూ. 102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన 7 ఆర్టీసీ బస్సులను ముఖ్యమంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 48,717 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలపై వడ్డీ 2 లో..

## మేం శాంతిని కోరుకుంటుంటే... పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయి

- శాంతి ప్రయత్నాలను పాక్ విఫలం చేసిందన్న మోదీ
- 2002 గుజరాత్ అల్లర్లపై వివరణ
- తాము ఓటు బ్యాంకు రాజకీయాలు చేయబోమని స్పష్టీకరణ



**వెలుతురు, న్యూ ఢిల్లీ , మార్చి 16:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికన్ ఏఐ రీసెర్చర్, ప్రముఖ పాడ్ కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ నిర్వహించిన ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2 లో..

## కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి

- బీజేఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మహేశ్వర్ రెడ్డి
- బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి చర్చను పక్కదారి పట్టించారని ఆరోపణ
- మేనిఫెస్టోలో లేని అంశాలను తెరపైకి తెస్తున్నారంటూ ఆగ్రహం



**వెలుతురు, హైదరాబాద్ , మార్చి 16:** బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డూప్ ఫైట్ చేస్తున్నాయని, బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి చర్చను పక్కదారి పట్టించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా, మేనిఫెస్టోలో లేని ఫ్యూచర్ సిటీ, కొడంగల్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళన, హైడ్రా వంటి అంశాలను ఎందుకు తెరపైకి 2 లో..

## ఆర్థిక అవస్థలున్నా... అభివృద్ధిలో తగ్గేదేలే!

**ప్రతి క్షణం... వరంగల్ ప్రగతి కోసం రేవంతన్న పరితపన**

**స్టేషన్ ఘనపూర్ లో మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు**



**వరంగల్ వెలుతురు మార్చి 16:** రాష్ట్రంలో గత పాలకులు సృష్టించిన విధ్వంసానికి... ప్రస్తుతం మనం ఎన్నో ఆర్థిక అవస్థలు ఎదుర్కొంటున్నామని... అయినా తాము రాష్ట్ర అభివృద్ధిలో ఎక్కడా తగ్గడం లేదని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పర్యటించి, పలు శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆడబిడ్డల స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులు అందజేశారు. మహిళా శక్తి పథకం ద్వారా లబ్ధిదారులకు... ఆర్టీసీ బస్సులను సీఎం రేవంత్ అందించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు.., సీఎం రేవంత్ 2 లో..

## ఇక సూపర్ ఫాస్ట్‌గా అమరావతి నిర్మాణం...

- సీఎం చంద్రబాబు సమక్షంలో సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం
- రూ.11 వేల కోట్ల నిధులు అందించనున్న హడ్కో
- జనవరి 22న హడ్కో బోర్డు ఆమోదం తెలిపిన మేరకు నేడు ఒప్పందం



**అమరావతి వెలుతురు మార్చి 16:** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం దిశగా మరో కీలక ముందుడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో నేడు సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ పాల్గొన్నారు. ఒప్పందం మేరకు ఏపీ రాజధాని అమరావతిలోని నిర్మాణాల కోసం రూ.11 వేల కోట్ల రుణం ఇవ్వనుంది. జనవరి 22న హడ్కో బోర్డు సమావేశంలో అమరావతికి నిధుల మంజూరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఆ మేరకు నేడు హడ్కో... ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలోనే హడ్కో నిధులు విడుదల చేయనుంది.

## పొట్టిశ్రీరాములు పేరు మార్చాల్సిన అవసరం ఏముంది?

- ఆయన గొప్ప దేశభక్తుడు. స్వాతంత్ర్య సమరయోధుడు
- హరిజనోద్ధరణ ఉద్యమం చేశారనే సంగతి మర్చిపోయారా?
- ఆంధ్రా మూలాలుంటే పేర్లు మార్చేస్తారా?
- ఎన్టీఆర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి పేర్లను కూడా మార్చే దమ్ముందా?
- ట్యాంక్ బండ్ పై ఉన్న ఆంధ్రుల విగ్రహాలను తొలగించే దమ్ముందా?
- తక్షణమే చేసిన తప్పును సరిదిద్దుకోండి
- దేశభక్తులు, ఆర్యవైశ్యలకు క్షమాపణ చెప్పండి
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫైర్...
- కరీంనగర్ లో పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఘన నివాళి అర్పించిన సంజయ్
- పొట్టి శ్రీరాములు పేరును తొలగించడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేంద్ర మంత్రిని కలిసిన ఆర్యవైశ్య సంఘం





**కరీంనగర్ వెలుతురు మార్చి 16:** పొట్టి శ్రీరాములు పేరిటనున్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఆ పేరును తొలగిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పొట్టిశ్రీరాములు గొప్ప దేశభక్తుడు, గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆర్యవైశ్యుల ఆరాధ్య నేత అని కొనియాడారు. అట్లాంటి గొప్ప నేత పేరును మార్చాల్సిన అవసరం ఏముందని మండిపడ్డారు. "సురవరం ప్రతాపరెడ్డి అంటే మాకు గౌరవముంది. తెలుగు భాష ఉన్నతికి క్రుషి చేశారు. తెలుగు భాషాభివ్రుద్ధికి ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు ఆయన పేరును పెట్టుకుంటే అభ్యంతరం లేదు. కానీ పొట్టి శ్రీరాములు తొలగించి అవమానించడం కరెక్ట్ కాదు"అని పేర్కొన్నారు.

పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు స్వయంగా అల్పాహారం అందించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ బండి సంజయ్ కు వినతి పత్రం అందజేశారు. సీపీఐ నాయకులు ప్రతిపాదిస్తే... సీఎం రేవంత్ రెడ్డి తన కులాభిమానంతోనే పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదించారని వాపోయారు. సీఎం తీరు దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధులతోపాటు ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దీనిని అడ్డుకోవాలని, అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించకుండా గవర్నర్ ను కోరాలని అభ్యర్థించారు.

అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ... "పొట్టి శ్రీరాములంటే... ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష ప్రాణాలర్పించిన అమరజీవి మాత్రమే కాదు.. గొప్ప దేశభక్తుడు. స్వాతంత్ర్య సమరయోధుడు. మంచి ఉద్యోగం, ఆస్తిపాస్తులను వదిలేసుకుని దేశం కోసం పోరాడిన వ్యక్తి. మహాత్మాగాంధీజీ ఇష్టమైన వ్యక్తి. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించిండు. సత్యాగ్రహ, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 3సార్లు జైలుశిక్ష అనుభవించిండు. చరఖా వ్యాప్తికి కృషి చేసిండు. హరిజనోద్యమం కోసం 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు నేటితో రెండేళ్లు పూర్తి




నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం, స్వరాష్ట్ర సాధనలో ప్రాణాలను అర్పించిన అమరుల ఆశయాలు అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి రెండు గదులు ఇందిరమ్మ ఇల్లు, పోడు భూముల అంశం, ధరణి సమస్యలు, పేదలకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ వంటి విషయాలను అడుగడుగునా ప్రజలతో చర్చించడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి మండలి సభ్యులతో కలిసి నేడు ప్రజా ప్రభుత్వంలో సుపరిపాలనకు దిశగా ముందుకు అడుగులు వేస్తున్నారు,

## హైదరాబాద్ తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం

రాయితీగా 92 కోట్ల 74 లక్షల చెక్కును అందజేశారు. జనగామ జిల్లాలోని 1289 SHG సంఘాలకు 100.93 కోట్ల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు. ఈ సందర్భంగా "ప్రజాపాలన – ప్రగతి బాట సభ"లో ముఖ్యమంత్రి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ ,ధనసరి సీతక్క ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఎంపీ కడియం కావ్య ,స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిజిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ. 630.27 కోట్లతో ప్రారంభించిన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ.200 కోట్లతో జాఫర్‌గఢ్ మండలంలోని కోనాయాచలం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.5.5 కోట్లతో ఘన్‌పూర్‌లో డిగ్రీ కాలేజీ, రూ.45. 5 కోట్లతో 100 పడకల ఆస్పత్రి, రూ.26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ లెవల్ ఆఫీస్ కాంప్లెక్స్, రూ.148.76 కోట్లతో దేవాదుల రెండో దశ, RS ఘన్‌పూర్ ప్రధాన కాలువ లైనింగ్ పనులు, 512 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, పలు రహదారుల విస్తరణ, సబ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను ప్రారంభించారు.

## లాలాపేట లో కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీల్యాడ్స్ కింద నిర్మించిన ఈ కమ్యూనిటీ హాల్, కమ్యూనిటీ సమావేశాలకు, వివిధ కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగకరంగా ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల ప్రజలు , అదికారులు పాల్గొన్నారు ,

## మేం శాంతిని కోరుకుంటుంటే... పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయి

మోదీ పాకిస్తాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. భారతదేశం శాంతిని నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తుంటే, అందుకు బదులుగా పాక్ నుంచి శత్రుత్వం, ద్రోహం ఎదురయ్యాయని అన్నారు. 2014లో తన ప్రమాణ స్వీకారానికి పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించానని, తద్వారా ఇరు దేశాల మధ్య సంబంధాలకు ఒక కొత్త ప్రారంభం ఉంటుందని ఆశించానని మోదీ గుర్తు చేసుకున్నారు. జ్ఞానం కలిగి వారు శాంతి మార్గాన్ని ఎంచుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాకిస్తాన్ ప్రజలు కూడా శాంతిని కోరుకుంటున్నారని, వారు నిరంతర పోరాటాలు, అశాంతి, భయంకరమైన ఉగ్రవాదంతో విసిగిపోయారని మోదీ అన్నారు. తన మొదటి పదవీకాలంలో పాకిస్తాన్‌తో సంబంధాలను మెరుగుపరిచేందుకు తాను చేసిన ప్రయత్నాలకు ఆశించిన ఫలితాలు రాలేదని ఆయన చెప్పారు. దశాబ్దాలలో ఎన్నడూ లేని విధంగా ఇది ఒక దౌత్యపరమైన ప్రయత్నమని ఆయన అన్నారు. తన విదేశాంగ విధానాన్ని ప్రశ్నించిన వారే, తాను సార్క్ దేశాధినేతలందరినీ ఆహ్వానించానని తెలుసుకుని ఆశ్చర్యపోయారని, అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన జ్ఞాపకాలలో ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని చక్కగా వివరించారని మోదీ తెలిపారు. ఇది భారతదేశ విదేశాంగ విధానం ఎంత స్పష్టంగా, నమ్మకంగా ఉందో చెప్పడానికి నిదర్శనమని, భారతదేశం శాంతికి, సామరస్యానికి కట్టుబడి ఉందని ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపామని, అయితే ఆశించిన ఫలితం రాలేదని ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. ట్రంప్‌పై గత సంవత్సరం జరిగిన హత్యాయత్నాల గురించి ప్రస్తావిస్తూ, అమెరికా అధ్యక్షుడి ధైర్యాన్ని, నిబద్ధతను మోదీ కొనియాడారు. డొనాల్డ్ ట్రంప్‌తో తనకు బలమైన అనుబంధం ఉందని ఆయన అన్నారు. 2002 గుజరాత్ అల్లర్ల గురించి మోదీ మాట్లాడుతూ... గోద్రా ఘటనపై తప్పుడు కథనాలు ప్రచారం చేశారని అన్నారు. 2002కు ముందు గుజరాత్‌లో 250కి పైగా అల్లర్లు జరిగాయని, మతపరమైన హింస తరచుగా జరిగేదని ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రపంచం కూడా ఉగ్రవాద కార్యకలాపాలు, హింస పెరుగుదలను చూసిందని ఆయన అన్నారు. 2002 నుండి గుజరాత్ రాష్ట్రంలో ఒక్క అల్లరు కూడా జరగలేదని ప్రధాని నొక్కి చెప్పారు. తన ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడదని, "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్" అనే సూత్రాన్ని అనుసరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అల్లర్ల తర్వాత తన ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రజలు ప్రయత్నించారని, కానీ చివరికి న్యాయం గెలిచిందని, కోర్టులు తనకు క్లీన్ చిట్ ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి



తెస్తున్నారని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్ దుబాయ్ లో ఏం చేశారో రికార్డులు ఉన్నాయని రేవంత్ రెడ్డి చెప్పినప్పటికీ, వాటిని ఎందుకు బయటపెట్టడం లేదని ఆయన నిలదీశారు. కాళేశ్వరం అవినీతి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేస్ వంటి అంశాలపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హామీలను విస్మరించి, ప్రశ్నలకు దాటవేస్తూ ఏకపాత్రాభినయం చేస్తున్నారని అన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇవాళ అసెంబ్లీలోని బీజేఎల్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సమాధానాలు చెప్పకుండా ఎదురుదాడి చేస్తున్నారని, ఆయన ప్రసంగం నిస్సారంగా ఉందని తెలిపారు. శాసనసభలో ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, అయితే వాటి ఊసే లేదని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, అభివృద్ధి అంశాలపై చర్చకు సిద్ధమా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు ముఖం చూపించలేని స్థితిలో రేవంత్ సర్కార్ ఉందని ఆయన విమర్శించారు. అభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని చెప్పడం సరికాదని, రుణమాఫీ పూర్తయిందని గవర్నర్ చేత అబద్ధాలు చెప్పించారని ఆయన ఆరోపించారు. నిర్మల్ జిల్లాలో రుణమాఫీ పూర్తయిందని నిరూపిస్తే తాను ఎలాంటి శిక్షకైనా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.

# ఆర్థిక అవస్థలున్నా... అభివృద్ధిలో తగ్గేదేలే!

(మొదటి పేజీ తరువాయి..)

రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సభలో మంత్రి సురేఖ ప్రసంగిస్తూ... ప్రతి క్షణం తెలంగాణ ప్రజలు, వరంగల్ బిడ్డల కోసం సీఎం రేవంతన్న పరితపిస్తున్నాడని చెప్పారు. అందుచేత, సీఎం రేవంతన్నకు తాము అంతా అండగా ఉంటామన్నారు. వరంగల్ ను సొంత ప్రాంతంలా చూస్తున్న సీఎం రేవంతన్నకు మంత్రి సురేఖ థ్యాంక్స్ చెప్పారు. గత ప్రభుత్వంలో స్టేషన్ ఘనపూర్, వరంగల్ జిల్లాలోని ఇతర నియోజకవర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆగ్రహించారు. అయితే, రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక... వరంగల్ ను తన సొంత ప్రాంతంలా అభివృద్ధి చేస్తున్నారన్నారు. తన సహచర మంత్రి సీతక్క కూడా రాష్ట్రంలోని మహిళా అభ్యున్నతికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నరని ప్రశంసించారు. వరంగల్ రెండోవ రాజధాని లాగా అభివృద్ధి చేయడం తకెంతో సంతోషంగా ఉందన్నారు.

### వరంగల్ ను టూరిజం స్పాట్ గా డెవలప్ చేయండి

వరంగల్ లో టూరిజం డెవలప్ మెంట్ కి మంచి అవకాశాలున్నాయని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతాన్ని ఒక మంచి టూరిజం స్పాట్ లాగా డెవలప్ చేయాలని సీఎంను కోరారు. రాణి రుద్రమ దేవి, సమ్మక్క-సారక్క లాంటి గొప్పగొప్ప మహిళా మణులు ఏలిన గడ్డ ఈ వరంగల్ అని ఆమె గుర్తు చేశారు. అయితే, ఇక్కడ ఏం చేయాలన్న ఆర్కియాలజీ డిపార్టుమెంటు వారు కొంచం సహకరించడం లేదని సీఎం దృష్టికి మంత్రి సురేఖ తీసుకెళ్ళారు. ఈ విషయంపై దృష్టి సారించాలని సీఎంను మంత్రి సురేఖ కోరారు.o

రేవంతన్న మాట ఇస్తే తప్పరని.... పాత వరంగల్ ను కొత్తగా... సరికొత్తగా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ హామీలు నేరవేరుస్తూ ముందుకు వెళ్ళుతున్నారని కితాబిచ్చారు. నిన్న రేవంతన్న అసెంబ్లీలో ఇచ్చిన స్పీచును చూస్తే, కాంగ్రెస్ ఈ రాష్ట్రానికి ఏం చేస్తుందో... ఏం చేయాలనుకుంటుందో అందరికీ అర్థం అవుతుందని స్పష్టం చేశారు. ఎయిర్ పోర్టు, టెక్స్టైల్ పార్కు కూడా త్వరలో రాబోతున్నాయని... వీటి కోసం రేవంతన్న ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో సీఎం వెంట తాము అందరం ఉంటామని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు.

# పొట్టిశ్రీరాములు పేరు మార్చాల్సిన అవసరం ఏముంది?

అనేక పోరాటాలు చేసిన నాయకుడు. "పొట్టి శ్రీరాములు లాంటోళ్లు నావద్ద 10 మంది ఉంటే చాలు.. ఎప్పుడో భారతదేశానికి స్వాతంత్యం తెచ్చేటోడిని"అని మహాత్మాగాంధీ బహిరంగంగానే చెప్పారంటే ఆయన ఎంత గొప్పవాడో అర్థం చేసుకోవాలి. అట్లాంటి మహనీయుడు పేరును తొలగించి తీరని అవమానం చేయడమేంది?"అని మండిపడ్డారు.

మహనీయులను కాంగ్రెస్ పార్టీకి అవమానించడం అలవాటుగా మారిందన్నారు. "ఆనాడు అంబేద్కర్ ను కూడా అడుగడుగునా అవమానించింది. ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేసిన పొట్టి శ్రీరాములును కూడా పిచ్చివాడిగా ముద్ర వేయాలని చూసింది." అని పేర్కొన్నారు.

"ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరాములు పేరును తొలగించిన కాంగ్రెస్ ప్రభుత్వం... ఎన్టీఆర్ పార్క్ కు ఆయన పేరును తొలగించే దమ్ముందా? కాసు బ్రహ్మనందరెడ్డి, నీలం సంజీవరెడ్డి పేరిట ఉన్న పార్కులకు వాళ్ల పేర్లను తొలగించే దమ్ముందా? కోట్ల విజయభాస్కర్ పేరిట ఉన్న స్టేడియంకు ఆ పేరును తొలగించే దమ్ముందా? అంతేందుకు ట్యాంక్ బండ్ పై అనేక మంది ఆంధ్రుల విగ్రహాలున్నాయి. వాటిని కూడా తొలగిస్తారా?..."అని ప్రశ్నించారు.

"ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుకుని పొట్టిశ్రీరాములు పేరును యధాతథంగా తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే ఆర్యవైశ్య సమాజానికి, దేశభక్తులందరికీ సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కోరుతున్నాం."అని పేర్కొన్నారు.

# తెలంగాణలో మహిళల భద్రత కరువైంది

- ఒక మహిళా ఎంపీ ఇంట్లోనే రక్షణ లేకుంటే, సామాన్య మహిళల పరిస్థితి ఏంటి..?
- పోలీసు వ్యవస్థ చేతులెత్తేసిందా?
- కాంగ్రెస్ హామీలు గాలికి - నేర నియంత్రణలో పూర్తిగా వైఫల్యం.
- రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి.
- డీకే అరుణ గారి ఇంట్లో ఘటనపై సమగ్ర విచారణ జరపాలి.
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- వెంటనే ఎంపీ డీకే అరుణ గారికి భద్రత కల్పించాలి.
- తెలంగాణలో మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.
- బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి



**హైదరాబాద్ వెలుతురు మార్చి 16:** తెలంగాణలో మహిళల భద్రత క్షీణించిందనే మరో ఉదాహరణగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ గారి ఇంట్లో చోటుచేసుకున్న ఘటన నిలిచింది. శ్రీమతి డీకే అరుణ గారి నివాసంలో ఓ అనుమానాస్పద వ్యక్తి చొరబడిన ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి కేవలం 200 మీటర్ల దూరంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం రాష్ట్రంలో భద్రతా వైఫల్యాన్ని వెల్లడిస్తోంది. రాష్ట్రంలో ఒక మహిళా ఎంపీ ఇంట్లోనే రక్షణ లేకుంటే, సామాన్య మహిళల పరిస్థితి ఏంటో ఊహించుకుంటేనే భయం కలుగుతోంది. అనుమానాస్పద వ్యక్తి ఉద్దేశ్యం ఏమిటో తెలియదు, ఇంట్లో చిన్న పిల్లలు ఉండటంతో ఈ ఘటన మరింత భయంకరంగా మారింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా చేతులెత్తేసింది. మహిళలపై జరుగుతున్న దాడులను నివారించేందుకు ఎటువంటి సమర్థమైన చర్యలు తీసుకోవడం లేదు. మహిళల భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య మరింత తీవ్రతరం అవుతోంది. మహిళల రక్షణ భారంగా మారి, నేరాలు పెరగడానికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని స్పష్టంగా కనిపిస్తోంది. గత ఎన్నికల సమయంలో మహిళలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు నేరాలను అరికట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందింది.

డీకే అరుణ గారి ఇంట్లో జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మహిళా మోర్చా డిమాండ్ చేస్తోంది. అలాగే, తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తక్షణమే పోలీస్ వ్యవస్థను అప్రమత్తం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తోంది. వెంటనే ఎంపీ డీకే అరుణ గారి కుటుంబానికి భద్రత కల్పించాలి.

## ఉస్మానియా యూనివర్సిటీలో ఆందోళన చేయవద్దంటూ విడుదల చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి

-జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 16:** ఓయూలో నిరసనలకు నిషేధం విధిస్తూ విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఓయు రిజిస్టర్ ఇచ్చినటువంటి ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళన పై ఉక్కు పాదం మోపడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని అన్నారు.నిరసన తెలిపే హక్కును రద్దు చేయాలనే ఉద్దేశంతోనే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని లింగంగౌడ్ విమర్శించారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు చేపట్టవద్దనడం విడ్డూరంగా ఉందన్నారు.

## పొంగిపోతున్న డ్రైనేజ్ సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం



**హైదరాబాద్ వెలుతురు మార్చి 16:** గత కొన్ని రోజులుగా హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద పొంగిపోతున్న డ్రైనేజ్ నీల సమస్యలకు ఎట్టకేలకు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ జోక్యంతో మరియు దానం నాగేందర్ జోక్యంతో పరిష్కారం దొరకడం జరిగింది. నిన్న రాత్రి మేనేజర్ ఉమాశంకర్ ఉండి కొత్త పైప్లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీజీఎమ్ కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, నయీమ్, జాకి, జైస్వాల్, సాయి, అఖిల్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ఫలితాలపై అభ్యర్థుల అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలి

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 16:** తెలుగు మీడియం అభ్యర్థులకు గ్రూప్ 1 ఫలితాలలో తీవ్ర అన్యాయం జరిగిందన్న అనుమానాలు ఉన్న నేపథ్యంలో ఆ యొక్క అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి మరియు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ గ్రూప్ 2,3 ల మాదిరిగా గ్రూప్ 1 ఫలితాలలో జనరల్ ర్యాంకింగ్ ఎందుకు ప్రకటించలేదో చెప్పాలని అన్నారు. వందమంది గ్రూప్ 1 టాపర్లలో తెలుగు మీడియం విద్యార్థులు ఎంతమంది ఉన్నారో బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు రవీందర్ పాల్గొన్నారు

## స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి : కేఎల్ ఆర్



**వెలుతురు, మహేశ్వరం, మార్చి 16:** మామిడిపల్లి గ్రామస్తుల ఇబ్బందులను పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కీచన్నగారి లక్ష్మా రెడ్డి(కేఎల్ ఆర్) అన్నారు, మహానగరంగా మారుతున్న మహేశ్వరం నియోజకవర్గం లో ప్రైవేటు కంపెనీల్లో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. ఇళ్లు, స్థలాలు ఎయిర్ పోర్ట్ కోసం త్యాగం చేసినా మాకు ఇంకా న్యాయం జరగలేదని మహిళలు మొరపెట్టుకున్నారు. తుక్కుగూడ కార్యాలయం లో అనేక సమస్యలతో జనం బారులు తీరారు.వారి సమస్యలను సావదానం విన్నా కేఎల్ఆర్.వెంటనే అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా పలువురు పాల్గొన్నారు.

## అన్నారం గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణంలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**గుమ్మడిదల వెలుతురు మార్చి 16:** గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి జాతర ఉత్సవాలను వీక్షించారు. అనంతరం గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు

# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 16:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ని ఆదివారం నాడు జూబ్లీహిల్స్ నివాసంలో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం వైఎస్ చాన్సెలర్ వైఎల్ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనను వైస్ చాన్సలర్ గా నియమించడం పట్ల సీఎం కు ఈ సందర్భంగా శ్రీనివాద్ కృతజ్ఞతలు తెలియజేశారు, కాగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన విశ్వ విద్యాలయం అభివృద్ధికి కృషి చేయాలని అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి అందిస్తామని సీఎం హామీ ఇచ్చారని వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్ తెలిపారు.

# ముల్కానూర్ లో జాతీయ రహదారి పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 16:**

హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో జాతీయ రహదారి పనులను ఆదివారం నాడు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో కలిసి పరిశీలించారు,అధికారుల అలసత్వం పనుల జాప్యం వల్ల జాతీయ రహదారి పనులు ఎక్కడిక్కడ వదిలేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే పనులు వేగంగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం అధికారులకు ఆదేశాలు ఇచ్చారు, మల్కనూరు గ్రామంలో జరిగే పనులు కల్వర్టు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని గ్రామస్తులకు ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు,జాతీయ రహదారి పనుల్లో భాగంగా ములకనూరు చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ప్రభాకర్ పరిశీలించారు,త్వరలో ఎమ్మెల్సీ కోదండరాం ఇతర ముఖ్య నేతలు జేఏసి నేతలతో సమావేశం ఏర్పాటు చేసి జాతీయ రహదారి పనుల్లో అంబేద్కర్ విగ్రహానికి ఇబ్బందులు లేకుండా నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు , ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను గౌరవించినప్పుడే సిరి సంపదలు విరాజిల్లుతాయి

- పద్మశ్రీ పురస్కార గ్రహీత, బాగవతారణి ఉమామహేశ్వరి



**వెలుతురు, సిటీ కల్చరల్ మార్చి, 16 :**

స్త్రీ ఎక్కడ గౌరవింపబడుతుందో అక్కడ సిరి సంపదలు విరాజిల్లు తాయని పద్మశ్రీ పురస్కార గ్రహీత, బాగవ తారణి ఉమామహేశ్వరి అ న్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ 7వ వార్షికోత్సవం పురస్కరిం చుకొని వివిధ రంగాల లో విశేష సే వలందిస్తున్న మహిళల కు శ్రీధాత్రి పురస్కారాల ప్రధానోత్స వ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదా రుడు డాక్టర్ కెవి రమణచారి కార్యాల యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమా మహేశ్వరి పాల్గొని ప్రసంగించారు. చారిటబుల్ ట్రస్ట్ గత ఏడు సంవ త్సరాలుగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళలు, కళాకారులను ప్రోత్సహిస్తు న్నారని తెలిపారు. ప్ర తి సంవత్సరం అంతర్జాతీయ మ హిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాలలో సేవలందించిన మహిళ లను గుర్తించి వారికి ధాత్రి పురస్కా రాలను అందజేయడం అభినందనీ యమన్నారు. ఈ సందర్భంగా మ హిళలకు శ్రీధాత్రి పురస్కారాలతో పాటు సాంస్కృతిక పాత్రికేయులను ఘ నంగా సన్మానించారు. యువ కళా వాహిని సంస్థ అధ్యక్షుడు లంక ల క్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగి న కార్యక్రమంలో జివిఆర్ ఆరాధన సంస్థ చైర్మన్ గుదిబండి వెంకట్ రె డ్డి , మానస ఆర్ట్స్ థియేటర్స్ కార్య దర్శి రఘుశ్రీ, సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి, వ్యాఖ్యాత బుర్ర మోహనకృష్ణ తదితరులు పా ల్గొన్నారు.

# వెల్లంకి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఈదమ్మ అమ్మవారి ప్రతిష్టాపన మహెూత్సవం

*అమ్మ వారికి పూజలు నిర్వహించిన తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి*



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 16**

వెల్లంకి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఈదమ్మ అమ్మవారి ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించిన గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో వెల్లంకి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, అష్ట ,ఆయురారోగ్యాలతో విలసిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ వరికుప్పల బాబురావు, ఎడ్ల నరేందర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, వరికుప్పల శంకరయ్య, వరికుప్పల సత్తయ్య, వరికుప్పల శ్రీశైలం, వరికుప్పల గోవర్ధన్, వరుకుప్పల భాస్కర్ వరికుప్పల కాశీరాం పాశం సతీష్ రెడ్డి, ఈసం ప్రభాకర్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

## - సిఎం రేవంత్ రెడ్డి

- తమది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 16:**

తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కేంద్ర సంఘ అధ్యక్షురాలు డా.జి నిర్మల తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన సంవత్సర డైరీ లోని సమాచారాన్ని పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ జి నిర్మల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పీ ఆర్ సీ , పాత పెన్షన్ అమలు , బకాయి ఉన్న డీ ఏ ల విడుదల తదితర పెండింగ్ సమస్యల పరిష్కారం చేయాలని కోరారు. అందుకు ముఖ్యమంత్రి తమది ఎంప్లాయీస్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని దశలవారీగా అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఉద్యోగులు ఉపాధ్యాయులుసహకరించాలన్నారురాబోయే ఆర్థిక సంవత్సరాములోగా పెన్షనర్ల బిల్లులు చెల్లిస్తామన్నారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూనే ప్రజల కొరకు పని చేయాలని అవినీతి రహితంగా పని చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఉద్యోగ సంఘాలతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ ముందుకెళ్తామని తెలిపారు. అంతేకాకుండా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఉద్యోగుల ఉపాధ్యాయుల యొక్క ప్రత్యక్ష ప్రాతినిధ్యం చాలా అవసరమన్నారు. అప్పుడు మాత్రమే సమస్యల పరిష్కారం సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ చైర్మన్ చిలగాని సంపత్ కుమార్ స్వామి, వైస్ చైర్మన్ గడ్డం బాలస్వామి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి పురుషోత్తం, జాజుల రంజిత్ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ఆనంద్ , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఏజే సుగంధిని, సిహెచ్ రేణుకా దేవి ఉమెన్కన్వీనర్ ,వాసనత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రామరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం కె రాజు, శంకర్, గ్రేటర్ అధ్యక్షులు కొంకటి మల్లేష్, గౌతమ్ తత్వానంద చారీ తదితరులు పాల్గొన్నారు.

# తొలి తరం దళిత కవి కుసుమ ధర్మన్న జయంతి సభ

**వెలుతురు రవీంద్ర భారతి మార్చి 16:**

తొలి తరం దళిత కవి కుసుమ ధర్మన్న అని, ధర్మన్న తన కలంతో, గళంతో, ఏకకాలంలో అంటరానితనంపై కుసుమ ధర్మన్న అలుపెరుగని పోరాటం చేశారు హైదరాబాదులో భాగ్యరెడ్డి వర్మతో స్నేహంగా ఉంటూ అనేక ఉద్యమాలు చేశారు హైదరాబాదులో భాగ్యరెడ్డి వర్మ గుంటూరులో గుర్రం జాషువా రాజమహేంద్రవరంలో





కుసుమధర్మన్న ఈ త్రయం దళిత జాతి కోసం అహర్నిశలు కృషి చేశారని కవి ఏం నరసింహారెడ్డి కొనియాడారు ఈ సమావేశానికి సభా అధ్యక్షత కోయ కోటేశ్వరరావు ఆయన మాట్లాడుతూ ఈ తరం కుసుమ ధర్మాన్ని స్ఫూర్తి తీసుకొని ముందుకు పోవాలని అన్నారు పురస్కార గ్రహీత గోరంటి వెంకన్న మాట్లాడుతూ నేను ఇట్లా ఉండడానికి కుసుమ ధర్మాన్ననే అని మాకు స్ఫూర్తి ఉంటూ నేను ఎక్కడ ఉన్నా ఏ పదవిలో ఉన్న ఆయన స్ఫూర్తి తీసుకొని ముందుకు పోతానని ఆయన అన్నారు పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం కుసుమ ధర్మన్న కళా పీఠం, తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కుసుమ ధర్మన్న జయంతి పురస్కరించుకొని కుసుమ ధర్మన్న స్మారక జాతీయ జీవన సాఫల్య పురస్కారాల ప్రదానం, కుసుమ ధర్మన్న రచనలు సాహితి సమాలోచన, కుసుమ ధర్మన్న కవనభేరి పుస్తకాల ఆవిష్కరణ మహెూత్సవం ఆదివారం రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, కోయి కోటేశ్వరరావు, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కే శ్రీనివాస్, ఆచార్యకి గౌరీ శంకర్, డా. జల్దీ విద్యాధర్, డాక్టర్ విజయలక్ష్మి పండిత్ ప్రముఖ కవి విమర్శకులు రామకృష్ణ చంద్రమౌళి, అంజనీ కుమారి, ఈ మధ్య పాలు అడుగు సరోజినీ దేవి, శ్రీ నారాయణస్వామి ప్రముఖ కవి సంపంగి నరసింహ పాల్గొని 'కుసుమ ధర్మన్న రచనలు –సాహితి సమాలోచన' 'కుసుమ ధర్మన్న కవనభేరి' పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం. కుసుమ ధర్మన్న స్మారక జాతీయ జీవన సాఫల్యం పురస్కారాలను ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ బిక్కి కృష్ణలకు ప్రదానం చేశారు. అలాగే ప్రముఖ కవులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ కుసుమ భోగరాజు బైసా దేవదాస్, కుసుమ ధర్మన్న కళాపీఠం చైర్పర్సన్ డాక్టర్ రాధా కుసుమ, కార్యదర్శి బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్రాణాలకు ముప్పుగా వేలాడుతున్న విద్యుత్ తీగలు!

- రైతుల జీవితాలతో ఆటలాడకండి చర్యలు తీసుకోండి
- రైతుల ఆవేదన - ఎవరూ పట్టించుకోరా?
- తమ ఆక్రోషం వెళ్లగకుతున్న పొద్దుటూరు గ్రామ రైతులు

**శంకర్ పల్లి వెలుతురు మార్చి 16**



రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో 651 సర్వే నెంబర్, పంట పొలాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తీగలు నేలపై పడిపోతుండటంతో రైతులు, కూలీలు తమ పొలాల్లో పనిచేయడానికే భయపడుతున్నారని రైతులు తమ బాధను వెళ్ళగకుతున్నారు. ఈరోజు తీగలు ఒకదానిపై ఒకటి పడటంతో భారీ అగ్ని ప్రమాదం సంభవించిందని వెంటనే స్పందించి మంటలు ఆర్పి



వేశామని తెలియజేశారు. పాత విద్యుత్ స్తంభాలు శిథిలావస్థలో ఉన్నాయి. తుపానులు, గాలుల వల్ల తీగలు ఊగిపోతున్నాయి. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే రైతుల ప్రాణాలకు భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉందిని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రాధేయ పడుతున్నారు.

**రైతుల విజ్ఞప్తి:**

వేలాడుతున్న తీగలను వెంటనే మరమ్మతులు చేయించి పాత స్తంభాలను కొత్త వాటితో మార్చి ఈ ప్రమాదకర పరిస్థితిని నియంత్రించాలని అంటున్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత ఇంజినీరింగ్ విభాగం, గ్రామ పంచాయతీ, జిల్లా కలెక్టర్ గారు దయచేసి ఈ సమస్యను పట్టించుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు రాములు, మల్లారెడ్డి, ముకుంద్ రెడ్డి తదితరులు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

# నిత్య వ్యాయామం తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం...

### *5 కే రన్ ను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు..*

**కూకట్ పల్లి మార్చి 16 వెలుతురు:**

నిత్య వ్యాయామం తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ లోని తులసి వనం వద్ద అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5 కే రన్ కార్యక్రమాన్ని ఆదివారం టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ చిన్న జీవితంలో ఏ పని చేయాలన్నా ఆరోగ్యమే ప్రథమం అని అందుకే ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని, ఆరోగ్య ప్రాధాన్యతను ప్రజల్లో పెంచేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాంటి సంస్థలకు ప్రభుత్వ సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ రన్ లో పెద్ద ఎత్తున యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, శేర్లింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**చేవెళ్ల వెలుతురు మార్చి 16**

ఉన్నతమైన స్థానంలో ఉన్న తెలంగాణ సభాపతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్వర్ రెడ్డికి వ్యతిరేకంగా నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ పిలుపుమేరకు కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో దళిత ముఖ్యమంత్రిని చేస్తానని అబద్ధాలు చెప్పినా కేసిఆర్ పది సంవత్సరాలు మంత్రిగా ఉండి ఒక సభాపతి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. వెంటనే జగదీశ్వర్ రెడ్డిని బర్తరఫ్ చేయాలి. వ్యాఖ్యలను వెంటనే ఆయన వెనక తీసుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యుద్ధన నిరసన కార్యక్రమాలు చేపడతాం. తెలంగాణను అప్పుల కుప్పగా చేసి వాటిపై మాట్లాడకుండా డైవర్ట్ చేయడానికే ఇలా చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం దళితులను వందించి మోసం చేసి బయట ముఖ్యమంత్రి చేస్తారని కెసిఆర్ అబద్ధపు మాటలు బూటకు మాటలు మాట్లాడాడు.

# ఆకట్టుకున్న వెన్న అక్కాచెల్లెళ్ల ప్రదర్శన




**హైదరాబాద్ వెలుతురు మార్చి 16:**

అక్కాచెల్లెళ్ల శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు ఉగాది పురస్కారాలు, అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రం 8వ వార్డు కుసుమవారి గూడెంకు చెందిన వెన్న వినితచంద్రశేఖర్ రెడ్డిల కుమార్తెలు జాహ్నవిరెడ్డి, మేఘనారెడ్డి లు చేసిన స్వాగత శాస్త్రీయ నృత్యం ఆకట్టుకోవడంతో హాజరైన ప్రముఖుల చేతుల మీదుగా పూలమాలతో, శాలవులతో ఘనంగా సన్మానించారని వారి తల్లిదండ్రులు తెలిపారు. చిన్నారులకు అరుదైన అవకాశం రావడంతో బంధుమిత్రులు వారిని అభినందించారు.

# అన్నా వదినలు బోసుపల్లి ఉమాదేవి ప్రతాప్ లకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 16:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ఉమాదేవి ప్రతాప్ గార్ల 42 వ వివాహ వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని దంపతులిద్దరు ఆయురారోగ్యాలతో కలకాలం సంతోషంగా ఉండాలని కోరుతూ వారికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర ఎస్సి మోర్చా కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు మైలారం బాబు, రంగారెడ్డి జిల్లా బిజెపి ఎస్సిమోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, కాంగ్రెస్ నాయకులు వద్దిగళ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## ఇండియాలో సైతం అక్రమ వలసలపై కఠిన చట్టం

అక్రమంగా దేశంలోకి చొరబడడం.. వారి ప్రాబల్యం పెరిగిన వెంటనే స్థానికులపై దాడులకు తెగబడడం అక్రమ వలసదారులకు సర్వసాధారణం అయిపోయింది. ముఖ్యంగా.. మయన్మార్, బంగ్లా దేశ నుంచి దేశంలోని అక్రమంగా చొచ్చుకు వస్తున్న అక్రమ వలసలతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. స్థానికంగా రాజకీయాలను సైతం ప్రభావితం చేస్తున్న ఆయా వర్గాలు.. అంతర్గత భద్రతకు ముప్పుగా మారాయి. కొన్ని సరిహద్దు రాష్ట్రంలోని పాలకులు వారి ప్రవేశాల్ని అనుమతిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నా? ఇప్పటి వరకు సమర్థనీయమైన చర్యలు మాత్రం చేపట్టిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలోనే.. కేంద్ర ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కపాదం మోపేందుకు సిద్ధమైంది. వారిని తిరిగి ఆయా దేశాలకు తరలించేందుకు కసరత్తులు చేస్తోంది.దేశంలో అక్రమ వలసలపై చర్యలను ముమ్మరం చేస్తూ కేంద్రం, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చర్యల్ని వేగవంతం చేశాయి. వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు సహా ఇతర చొరబాటుదారులను గుర్తించి, వారిని బహిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదే అంశంపై గత నెలలో స్పందించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. నకిలీ పత్రాల ద్వారా బంగ్లాదేశ్, రోహింగ్యా అక్రమ వలసదారులకు సాయపడుతున్న నెట్‌వర్క్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారి ప్రవేశాన్ని కష్టతరం చేసే కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు గత మూడు నెలలుగా దేశవ్యాప్తంగా వందలాది మంది అక్రమ బంగ్లాదేశీయులు, రోహింగ్యాలను గుర్తించారు. వారిని అరెస్టులు చేస్తూ.. నిర్బంధంలోకి తీసుకుంటున్నారు.జనవరి మొదటి వారంలో ఢిల్లీ పోలీసులు నిర్వహించిన సోదాల్లో.. దేశంలో అక్రమంగా ప్రవేశించిన ఎనిమిది మంది బంగ్లాదేశ్ జాతీయులను అరెస్టు చేశారు. మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు? వీరంతా 2012 నుంచి దేశంలో దర్జాగా నివసిస్తున్నట్లు గుర్తించారు. ఢిల్లీ పోలీసులు సౌత్ వెస్ట్ డిస్ట్రిక్ట్ లో వెరిఫికేషన్ డ్రైవ్ నిర్వహించగా.. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉంటున్న మరో ఐదుగురు బంగ్లాదేశ్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. మార్చి 11న చొరబాటుదారుల కోసం మరోమారు సోదాలు నిర్వహించగా.. మరికొంత మంది బంగ్లాదేశ్ ముస్లింలు బయటపడ్డారు. వీరంతా.. నకిలీ పత్రాలను సృష్టించి దేశంలో అక్రమంగా ప్రవేశించినట్లుగా గుర్తించారు. ఈ ఏడాది జనవరిలో లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా ఢిల్లీలో అక్రమంగా ఉంటున్న బంగ్లాదేశ్ జాతీయులను గుర్తించేందుకు ఆపరేషన్ ప్రారంభించాలని పోలీసులను ఆదేశించిన తర్వాత పోలీసులు దేశ రాజధాని అంతటా తనిఖీలు నిర్వహిస్తున్నారు. దేశ రాజధానిలో నివసిస్తున్న అనేక మంది అక్రమ వలసదారులు ఈ ప్రాంతంలో తీవ్రమైన నేర కార్యకలాపాలతో ముడిపడి ఉన్నట్లు ఈ సోదాల్లో వెల్లడైంది.ఈ సంవత్సరం ఫిబ్రవరిలో అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు 15 మంది బంగ్లాదేశ్ జాతీయులను అరెస్టు చేశారు. వారు వ్యభిచారం కోసం మైనర్ బాలికలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే.. మార్చి 10న మహారాష్ట్రలోని థానేలోని సెషన్స్ కోర్టు ఒక బంగ్లాదేశ్ జాతీయుడిని దేశంలోకి అక్రమంగా ప్రవేశించి నివసిస్తున్నందుకు దోషిగా నిర్ధారించింది. 1946 నాటి విదేశీయుల చట్టంలోని సెక్షన్ 14 కింద అతను దోషిగా తేలింది. విచారణలో, అతను తాను బంగ్లాదేశ్ జాతీయుడినని, ఒక ఏజెంట్‌కు రూ. 20,000 చెల్లించి భారతదేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించినట్లుగా అంగీకరించాడు.ఇలా.. ఒకటి రెండు చోట్ల కాదు.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో బంగ్లాదేశ్, రోహింగ్యా ముస్లింలు భారీ ఎత్తున నివసిస్తున్నట్లు నిఘా వర్గాలు, భద్రతా దళాలు అంచనాకు వచ్చాయి. వీరంతా.. వివిధ నేరాల్లో పాల్గొంటూ.. దేశాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా కేంద్రం అనుమానిస్తోంది. ఈ కారణంగా.. అమెరికా ప్రభుత్వం నిర్వహించినట్లుగా దేశ వ్యాప్తంగా విస్తృతంగా సోదాలు నిర్వహించి, అక్రమ వలసదారుల్ని దేశం నుంచి తరిమేయాలని చూస్తున్నారు. ఇందుకోసం.. అక్రమ వలసదారులను గుర్తించి, వారి వివరాలను నమోదు చేయడం, వారిని ప్రత్యేక నిర్బంధ కేంద్రాలకు తరలించాలని చూస్తోంది. మరోవైపు.. సరిహద్దు భద్రతను బలోపేతం చేయడం ద్వారా, అక్రమ ప్రవేశాలను నిరోధించడంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం.. బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె నిర్మించడం, వలసదారులు బోర్డర్ దాటకుండా నిరోధించేందుకు చర్యలు చేపడుతోంది.దేశంలోని అక్రమ వలసలను నియంత్రించేందుకు, విదేశీయుల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టంతో ముందుకు వచ్చింది. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025 పేరుతో రూపొందించిన ఈ బిల్లులో అక్రమ వలసల్ని నిరోధించేందుకు చర్యలు చేపట్టింది. ఈ బిల్లును మార్చి 11, 2025న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఇందులో.. అక్రమ వలసల నిరోధానికి.. కఠిన శిక్షలు అమలు చేయాలని సూచించారు. అందులో భాగంగా.. పాస్‌పోర్టు లేదా వీసా లేకుండా భారత్‌లోకి ప్రవేశించే విదేశీయు లకు రూ.5 లక్షల వరకు జరిమానా, ఐదేళ్ల జైలుశిక్ష విధించేందుకు న్యాయస్థానాలకు అవకాశం కల్పించారు. అలాగే.. డాక్యుమెంట్లు ఫోర్జరీ చేసి ప్రవేశించే వారికి ఏడేళ్ల వరకు జైలుశిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధించేలా.. చట్టాన్ని అమలు చేయాలని ప్రతిపాదించారు. దాంతో పాటే.. విదేశీయుల రాకపోకలు, నివాసం, పర్యటనలను పర్యవేక్షించేందుకు కేంద్రానికి పూర్తి అధికారం ఉంటుందని ఈ బిల్లు ద్వారా కేంద్రం స్పష్టం చేసింది.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం

# హామీల ఎగవేతలు- సమాధానాల దాటవేతలు

### ఇది రాష్ట్ర ప్రభుత్వ దుస్థితి

### బీజేపీ సభ పక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 16:**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీల ఎగవేతల, సమాధానాల దాటవేతల ప్రభుత్వ,రేవంత్ రెడ్డి ది ఏకపాత్రాభినయం నిన్న అసెంబ్లీలో చూశాం,రేవంత్ కాలేజీ రోజుల్లో ఇలాంటి ఏకపాత్రాభినయం చేసినట్టున్నాడు,నేను గవర్నర్ ప్రసంగంపై ప్రశ్నిస్తే ఎక్కడా సమాధానం చెప్పకుండా దాటవేశార,జవాబులు చెప్పకుండా కేవలం ఎదురుదాడి చేయడమే కనిపించిందని బీజేపీ పార్టీ ప్రతి పక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి విమర్శించారు, ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పస లేని, మ్యాటర్ లేని ఏకాపాత్రాభినయం మాత్రమె రేవంత్ చేశార,శాసనసభలో 6 గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తానని రేవంత్ హామీ ఇచ్చారు,ఏ హామీలు గెలిపించాయో.. ఆ గ్యారెంటిలకే చట్టబద్ధత లేకుండా పోయింది,సభ ఇంకా కొనసాగుతోంది

6 గ్యారెంటీలు, ఇచ్చిన హామీలు, అభివృద్ధి అంశాలపై చర్చకు సిద్ధమా?తెలంగాణ ప్రజలకు ముఖం చూపించలేని దుస్థితిలో రేవంత్ సర్కార్ ఉంద,అభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయా? ఇంకా ఎవరైనా అడ్డుకుంటున్నారా అనేది చెప్పాలి,రుణమాఫీ పూర్తిచేశామని గవర్నర్ తో అబద్ధాలు చెప్పించారు,నిర్మల్ లో ఏ గ్రామానికి వెళ్లినా సరే.. రుణమాఫీ పూర్తి అయిందని నిరూపిస్తే ఎంతటి శిక్షకైనా నేను సిద్ధమే,మేనిఫెస్టోలో పెట్టని ఫ్యూచర్ సిటీ, కొడంగల్ డెవలప్ మెంట్, మూసీ ప్రక్షాళన, హైడ్రా అంశాలను ఎందుకు ఎత్తుకున్నారు,లంకె బిందెల కోసమా?

మీ ఆస్థాన గుత్తేదారుల ప్రాజెక్టులకు రీ ఎస్టిమేషన్ వేసి ఇస్తున్న మీకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలియదా?,వారి జేబులు నింపే శ్రద్ధ పేదలకు మంచి చేసేందుకు పట్టింపు లేదా,కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి,బీఆర్ఎస్ నేతను సభ నుంచి బహిష్కరించి దానిపై చర్చ డైవర్ట్ చేస్తున్నారు

### మీ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరగలేదంటే ఎలా?

కేటీఆర్ దుబాయ్ లో ఏం చేశాడో రికార్డులు ఉన్నాయన్నారు.. వాటిని బయట పెట్టి చర్యలు ఎందుకు తీసుకోవడం లేద,కాళేశ్వరం అవినీతి, ధరణి, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేస్ అంశాలపై చర్యలేవి? కేసీఆర్ అవినీతి చేసిన లక్షల కోట్లను ఎందుకు వెనక్కి తేలేకపోతున్నారు. కేసీఆర్ అవినీతి సొమ్మును తెస్తారని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులను అరెస్ట్ చేస్తా.. బొక్కలో వేస్తానన్నారు ఏమైంది?మీ మంత్రి పొంగులేటి బాంబులు పేలుతాయన్నారు.. అవన్నీ తుస్సు బాంబులయ్యాయి. ఎన్నికల ముందు కేసీఆర్ కుటుంబంపై రేవంత్ చేసిన అవినీతి ఆరోపణలను ఎప్పటి వరకు బయట పెడతారో డేట్ చెప్పాల,మళ్ళీ నేనే ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ చిట్ చాట్ లో చెప్పార,అంటే ఆయనకు నమ్మకం లేక అలా చెప్పారేమో,మంత్రులు ఆయన్ను ప్రశాంతంగా ఉండనివ్వడంలేదని ఇక్కడే అర్థమవుతోందమరో ఐదేండ్లు కాదు.. ఈ ఐదేండ్లు ఉంటారో సరిగ్గా చూసుకోండి,రేవంత్ కు ఈ బట్టలు ఊడదీసే ఫాంటసీ ఏంటో?.. ఏం చూద్దామని ఇలా అంటున్నాడో

చట్ట సభల్లో ఒక ముఖ్యమంత్రి మాట్లాడే భాషేనా ఇది,

### రేవంత్ కేసీఆర్ లాగా మారారు

గతంలో జానారెడ్డిని పెద్దలు అంటూ చివరకు ఇంటికి పంపించారు,నాకు మహేశ్వర్ రెడ్డి మంచి మిత్రుడు అని సీఎం చేసిన వ్యాఖ్యలు కూడా అలాంటివే,ముందు రేవంత్ ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులను సరిగ్గా కాపాడుకోమను,రేవంత్ రెడ్డి హామీల ఎగవేతల, సమాధానాల దాటవేతల ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్కూల్, కాలేజ్ రోజుల్లో ఛాంపియన్ అనుకుంటా ఏకపాత్రాభినయ%శీ% లో అందుకే నిన్న అసెంబ్లీలో ఏకబిగిన రెండు గంటల పాటు వివిధ అంశాలపై ఏకపాత్రాభినయాన్ని రక్తి కట్టించారు. గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చలో నేను లేవనెత్తిన అంశాలకు మాత్రం సమాధానం చెప్పకుండా దాటవేశారు. అందుకు ఆయనప్రసంగాన్నిఏకపాత్రాభినయం అని విమర్శించాల్సి వస్తోంది. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగవేతల ముఖ్యమంత్రిగా రికార్డు సాధిస్తున్న రేవంత్ రెడ్డి .నిన్న గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చలో మేము లేవనెత్తిన అంశాలకు సమాధానాలు చెప్పకుండా దాటవేసారు. అందుకే రేవంత్ రెడ్డి ..హామీల ఎగవేతల, సమాధానాల దాటవేతల ముఖ్యమంత్రి గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వానికి నిబద్ధత ఉందని చెప్పుకున్నారు. మరి ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించడంలో నిబద్ధత ఏదీ

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అభయ హస్తము పేరుతో ఆరు గ్యారంటీల కార్డును ప్రధాన హామీగా ఇచ్చింది. కాంగ్రెస్ ముఖ్య నేతలు అంతా ఈ ఆరు గ్యారంటీలను బాండ్ పేపర్ల రూపంలో ప్రజలకు ఇచ్చి ఎన్నికల్లో విస్తృత ప్రచారం కల్పించారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ఫైల్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజే సంతకమైతే చేశారు. చట్టం చేస్తామని 2023 డిసెంబరులో జరిగిన తొలి అసెంబ్లీ సెషన్సులోనే ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కానీ ఇప్పటికీ చట్టబద్దత కల్పించలేదు. ఆరు గ్యారంటీలకు ఎందుకు చట్టబద్దత కల్పించలేకపోయారు. ఎప్పుడు కల్పిస్తారనే అంశాన్నే నేను ప్రశ్నించాను. కానీ, సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పకుండా దాటవేశారు.

కాంగ్రెసును గెలిపించిన ఆరు గ్యారంటీలనే విస్మరించడం మోసం కాదా?ఈ ఆరు గ్యారంటీలకు సంబంధించి ఉన్న13 హామీలకు గత బడ్జెట్లో అరకొరగా నిధులు కేటాయించారు. అదే అభయహస్తానికి చట్టబద్ధత కల్పించి ఉన్నట్లయితే వాటికి తప్పనిసరిగా నిధులు కేటాయించాల్సి ఉండేది. లేకపోతే కోర్టులో సవాలు చేయడానికి వెసులుబాటు ఉండేది. ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయకపోతే, కోర్టు ద్వారా ఆ హామీలను అమలు చేయడానికి వీలుండేది. అందుకే అభయ హస్తానికి చట్టబద్ధత అన్నందుకే జనం కాంగ్రెసుకు ఓట్లు వేసారు. చట్టబద్ధత అంటున్నారు కదా, అమలు చేయకపోతారా అని జనం కాంగ్రెసు నమ్మి ఓటు వేశారు. నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైనట్టు అన్న సామెత చందంగా ఉంది కాంగ్రెస్ అభయ హస్తం ఆరు గ్యారంటీల కార్డు హామీ ముచ్చట.

ఇచ్చిన హామీలు, వాటి అమలుపై ప్రజల మధ్య బహిరంగ చర్చకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన 420 హామీల్లో రేవంత్ సర్కారు గత 15 నెలల కాలంలో ఎన్ని హామీలను అమలు చేసిందో, మిగిలినవి ఎందుకు అమలు చేయలేకపోయిందనే అనే అంశాన్ని ప్రశ్నించాను. కానీ, సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పకుండా దాటవేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసును గెలిపించిన రైతులు, యువత, మహిళలు, పెన్షనుదారులు ... మరి ఈ నాలుగు వర్గాలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేసింది, ఎంత మేరకు అమలు చేసిందనే అంశంపై సంబంధిత వర్గాల మధ్య బహిరంగ చర్చకు ముఖ్యమంత్రి, మంత్రులు సిద్దమా? కాంగ్రెసుకు ఓట్లు వేసి గెలిపించిన నాలుగు వర్గాలను రేవంత్ సర్కారు ఈ 15 నెలల కాలంలో మోసం చేసింది. కాంగ్రెసును గెలిపించిన కీలక వర్గాలకు ఇచ్చిన హామీల అమలుపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సమాధానాలు దాటవేశారు. అసలు వీటిపై చర్చకే కాంగ్రెస్ సర్కార్ సిద్దంగా లేదు. కాంగ్రెస్ హామీల అమలుపై చర్చించేందుకు 15రోజులపాటు అసెంబ్లీని నడపాలని నేను బీఏసీలో డిమాండ్ చేస్తే, సభను నడిపే దమ్ము లేక ప్రభుత్వం వెనకడుగు వేసింది. బడ్జెటును పాసు చేసుకునేందుకు టెక్నికల్ గా సభను నడుపుతున్నారే తప్ప కాంగ్రెస్ సర్కారుకు అసలు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి లేదు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డిని అడ్డుకుంటున్నది ఎవరు

కాంగ్రెస్ సర్కారు ప్రజలకు మేలు చేయాలని ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే ధోరణిలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు. కాంగ్రెస్ హామీలను అమలు చేస్తామంటే ఎవరు అడ్డుపడ్డారో, ఎక్కడ అడ్డుపడ్డారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేసామంటున్న ప్రభుత్వ పెద్దలు ... గ్రామాల వారీగా రుణమాఫీ ఎందరికి, ఎంత మేరకు అయిందో వివరాలు బయటపెట్టాలి. కానీ వారికి ఎందుకు రుణమాఫీ కాలేదో కూడా సంజాయిషీ ఇవ్వాలి. రైతుభరోసా గత ఖరీఫ్ సీజనుకు ఎగ్గొట్టింది వాస్తవం కాదా, రైతు భరోసా, రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఎందుకు అమలు చేయడం లేదు. మహిళలకు నెలకు రెండున్నరవేలు ఇస్తామన్న మహాలక్ష్మీ స్కీము అమలుపై, అలాగే నిరుద్యోగులకు నెలకు నాలుగు వేలు ఇస్తామన్న స్కీము అమలుపై రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు కనీస కసరత్తు చేయని విషయం వాస్తవం కాదా. విద్యార్థినులకు స్కూటీలు, ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం వంటి హామీలు ఎందుకు అమలవతలేవు. కాంగ్రెస్ సర్కార్ తెస్తామన్న జాబ్ కాలేండర్ ఏమైంది. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైంది. పెన్షనుదారులకు పెంచుతామన్న పెన్షను మొత్తాన్ని పెంచని విషయం వాస్తవం కాదా. మరి రైతులు, యువత, మహిళలు, పెన్షనుదారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలేవీ అడ్డుపడలేదే... ఇది ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా ఉంది. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక విపక్షాలను ఆడిపోసుకునే ఎత్తుగడను అమలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రజలేమీ అమాయకులు కాదు, ముఖ్యమంత్రి అసమర్థుడు అని వారికి ఇప్పటికే అర్థమైంది. అందుకే గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెసును ఓడించారు,ప్రతిపక్షాలు ఏ అభివృద్ధిని అడ్డుకున్నాయి ముఖ్యమంత్రి మాట్లాడడానికైనా ఓ పద్ధతి ఉండాలి కదాసీఎంగా రేవంత్ రెడ్డి తెలంగాణను బాగు చేస్తానంటే విపక్షాలు అడ్డుకుంటున్నాయని మట్లాడారు. మరి చేసిన అభివృద్ధి ఏంటి, అడ్డుకున్నది ఎవరు. కొడంగల్ లో భూసేకరణ విషయంలో హై కోర్టు స్టే ఇచ్చింది. అంటే ప్రభుత్వం నిబంధనలను పాటించలేదనేగా హై కోర్టు స్టే ఇచ్చింది. హైడ్రా ద్వారా చెరువులను పరిరక్షిస్తానంటూ రేవంత్ బయలు దేరారు. పాతబస్తీలో ఉన్న ఓవైసీ కాలేజీని కూల్చండని మేమే డిమాండ్ చేసాం. కానీ రేవంత్ సర్కార్ భయపడింది. దుర్గం చెరువు బఫర్ జోనులో సీఎం రేవంత్ సోదరుడి ఇల్లు ఉందన్నారు. మరి దాన్ని ఎందుకు కూల్చలేదు. హైడ్రా ఎందుకు ఆరంభ శూరత్వమైంది. దాన్ని అడ్డుకున్నది ఎవరు. హైడ్రా వల్ల తమ ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చిందని, దానిని సరిచేసుకోవాల్సి ఉన్నదని ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తాజాగా మాట్లాడలేదా ... ఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా హైడ్రా వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని, హైడ్రాను ఆపాలంటూ మాట్లాడలేదా ... అడ్డుకున్నది ఎవరు, మీ నేతలే కదా, అపుడు అనుమతులు ఇచ్చి ఇపుడు కూల్చివేయడం సరికాదన్న హైకోర్టు ... అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై కేసులు పెట్టాలన్న హైకోర్టు ... మరి ఎందుకు హైకోర్టు సూచనలను పాటించలేదు. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును ఎవరు అడ్డుకున్నరు... తమకు పునరావాసం కల్పించి తమ నివాసాలను కూల్చమనే కదా మూసీ పేదలు కోరింది. మూసీ నదీ ప్రక్షాళన ప్రాజెక్టు అంచనా వ్యయం కేవలం మూడు నెలల్లోనే రూ.50వేల కోట్ల నుంచి రూ. లక్షన్నర కోట్లకు ఎలా పెరిగింది, ఎందుకు పెరిగిందో, దీని వెనకున్న మతలబేంటో ... అసలింతకీ ఈ మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ ఉందో లేదో ముఖ్యమంత్రే స్పష్టత ఇవ్వాలి. అంటే బీఆర్ఎస్ హయాంలో కేసిఆర్ కుటుంబానికి కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టులు ఎలా అయితే కామధేనువుగా ఉన్నాయో .... ఇపుడు సిఎం రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును ఏటిఎంగా మలుచుకునేందుకు ప్లాన్ గీసారు. కేసిఆర్ హాయంలో వేల కోట్లు అవినీతి జరిగినట్టే ఇపుడు రేవంత్ సర్కార్ కూడా వేల కోట్ల అవినీతి కోసం మూసీ ప్రాజక్టు, ఫోర్త్ సిటీ ప్రాజెక్టులను చేపట్టినట్టుగా ఉంది.

బీఆర్ఎస్ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నదంతా డూప్ ఫైటింగే %% దుబాయ్ లోగుట్టు ఎందుకు బయటపెట్టడం లేదు

మేం మొదట్నుంచి ఆరోపిస్తున్నట్టుగా కాంగ్రెస్ – బీఆర్ఎస్ ఒక్కటే అని తేలిపోయింది. గులాబీ దొంగలకు రేవంత్ కొమ్ము కాస్తున్నారు. దుబాయ్ నుంచి రికార్డులు తెప్పించామని, ఎవరెవరికి ఎక్కడెక్కడ ఏమున్నాయనే గుట్టంతా రికార్డుల్లో ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి... మరి ఆ గుట్టును ఎప్పుడు రట్టు చేస్తారు ... మరిపుడు ఆ వాస్తవాలను బయటపెట్టకుండా ఆపుతున్నది ఎవరు ... దుబాయ్ లో చనిపోయిన టాలివుడ్ ప్రొడ్యూసర్ కేదార్ బీఆర్ఎస్ లీడర్ కేటిఆర్ కు మిత్రుడే, మరి తన మిత్రుడి మరణంపై కేటిఆర్ ఎందుకు స్పందించలేదని గతంలో కూడా (ఫిబ్రవరి 26న) సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇదే అంశంపై మళ్లీ నిన్న అసెంబ్లీలో మాట్లాడారు. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డినే తన వద్ద అన్ని రికార్డులు ఉన్నాయన్నపుడు బయటపెట్టకుండా ఇలా మాట్లాడితే, దాన్ని బ్లాక్ మెయిల్ అంటారు సీఎం గారు ... మీరు పూర్వాశ్రమంలో చేసిన దందాను ముఖ్యమంత్రి అయ్యాక కూడా కొనసాగిస్తున్నారా ... మీకు దమ్ముంటే దుబాయ్ రికార్డులను బయటపెట్టాలి.బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై కేసులేవీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలవుతున్నా ఇప్పటి వరకు బీఆర్ఎస్ అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోలేదు. బీఆర్ఎస్ నేతలెవరినీ అరెస్టు చేయలేదు. ఒక్క ఫోన్ ట్యాపింగులో తప్ప మరో దానిపై కేసు కూడా నమోదు కాలేదు. బీఆర్ఎస్ నేతల అవినీతిని కక్కిస్తామన్న రేవంత్ రెడ్డి ఇపుడెందుకు కాలయాపన చేస్తున్నారు. తెరవెనక ఏదో మంత్రాంగం నడుస్తోందనేది సర్వత్రా వ్యక్తమవుతున్న అనుమానం. బీఆర్ఎస్ పాలనలో బీహారీ ఐఏఎస్ లు దోచుకుంటున్నారని ప్రతిపక్షంలో ఉన్నపుడు ఆరోపించిన రేవంత్ రెడ్డి, ఇపుడు సిఎం అయ్యాక గతంలో తాను ప్రస్తావించిన అవినీతి అధికారుల భరతం ఎందుకు పట్టడం లేదు. బీఆర్ఎస్ పాలనలో కీలక శాఖలను పర్యవేక్షించిన ఐదారుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులు అక్రమ ఆస్తులు సంపాదించుకున్నారని, వారిపై కేసులు పెట్టకుండా ఉండేందుకు సిఎం రేవంత్ రెడ్డి వారిని బ్లాక్ మెయిలింగ్ చేసి, సెటిల్మెంట్ చేసుకున్నాడనే ఆరోపణలున్నాయి. అంటే రేవంత్ రెడ్డి డాన్ లకే డాన్ గా మారినట్టు అనిపిస్తోంది.

కాళేశ్వరం ప్రాజెక్టు, ధరణి పోర్టల్, మిషన్ భగీరథ, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి భారీ అవినీతి, అక్రమాలకు సంబంధించిన కేసులను సిబిఐ విచారణకు ఇవ్వకుండా రేవంత్ సర్కారు వాటిని నీరుగార్చేందుకు ఎందుకు ప్రయత్నిస్తోంది. ఈ స్కాముల్లో దోషులెవరనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ తేలుస్తుంది. పరిస్థితి చూస్తుంటే బీఆర్ఎస్ నేతల నుంచి కమిషన్లు తీసుకుని ఈ కేసులన్నింటిని నీరు గార్చాలని చూస్తోందా ... రేవంత్ సర్కారు బ్లాక్ మెయిలింగ్ టాక్టిక్స్ ను వాడుతోందా అనే అనుమానాలు వస్తున్నాయి. వీటిపై సిఎం రేవంత్ రెడ్డి స్పందించాలి,ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగా రేవంత్ సర్కారు బీఆర్ఎస్ నేతలు చేసిన అవినీతి, అక్రమాల వివరాలను బయటపెట్టాలి. లేదా తాము గతంలో వారిపై అబద్దాలు, అవాస్తవాలతో కూడిన ఛార్జ్ షీట్లు ఇచ్చినట్లు తప్పు ఒప్పుకోవాలి. ఈ రెండూ చేయలేదంటే రేవంత్ రెడ్డి సెటిల్మెంట్ మాస్టర్ అని, కమిషన్ల కింగ్ అని, వసూళ్ల రాజా అని మేం చేస్తున్న ఆరోపణలు కరెక్టే అని రుజువైనట్టే. తెలంగాణ పరిస్థితి పేనం నుంచి జారి పొయిలో పడినట్లుగా ఉంది. గొర్రెలను తినోటోడు పోయి బర్రెలను తినోటోడు వచ్చిండు. దొంగల పాలన పోయి గజదొంగల పాలన వచ్చింది.

రేవంత్ రెడ్డీ మళ్లీ రెండో దఫానా ... అసలు ఆయన ఫుల్ టర్మ్ కాదు కదా హాఫ్ టర్మ్ కూడా కొనసాగరు.. రెండో టర్మ్ కూడా తానే సీఎం అని రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేసాడు. ఈ విషయాన్ని ఆయన కెమరాల ముందు చెప్పడానికి భయపడి చిట్ చాట్ చేసారంటేనే, ఆయనలో ఎక్కడో తన సీఎం కుర్చీ కిందకు నీళ్లు వస్తున్నాయని కలవరపడుతన్నట్టుగా ఉంది. రేవంత్ రెడ్డి రెండో టర్మ్ కాదు, అసలు ఫుల్ టర్మ్ ఐదేళ్లు పాటు రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఉండదు. అసలాయన హాఫ్ టర్మ్ సిఎంగా కూడా కొనసాగడం డౌటే. ఇప్పటికే కలహాల క్యాబినెట్, కరప్షన్ క్యాబినెట్ అని ముద్రపడిన సర్కారు ఇమేజ్ ను ఎలా కాపాడాలా అని పార్టీ వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ కసరత్తు చేస్తున్నారు. ఆమె ఇచ్చే రిపోర్టు ప్రకారం మరి కొద్ది నెలల్లో సీఎం మార్పు ఖాయం. అసలామే తెలంగాణకు వచ్చిందే మిషన్ సిఎం ఛేంజ్ అనే టాస్క్ పై అని నేను గతంలోనే చెప్పాను. భవిష్యత్తులో జరిగేది కూడా అదే అని బీజేపీ శాసన సభపక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి తెలిపారు,

# ఆల్విన్ కాలనీలో మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం..

- స్పీకర్ కు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసిన యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్..



**కూకట్ పల్లి మార్చి 16 వెలుతురు:**
బిఆర్ఎస్ పార్టీ మాజీమంత్రి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపే విధంగా ప్రవర్తించిన నేపథ్యంలో నిరసనగా ఆదివారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హెూటల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుల ఆధ్వర్యంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, నాయకులు మరేళ్ల శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా అమర్యాదగా అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో స్పీకర్ ని అవమానించడాన్ని ఖండిస్తూ స్పీకర్ ని ఏకవచనంతో సంభోదించి మాట్లాడిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వెంటనే స్పీకర్ కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, యాదగిరి, అగ్రవాసు, నాగరాజు, ఖలీమ్, సూర్యవంశం, ఎం.రాజు, రూబిన్, సీహెచ్ రవి, నారాయణ, రామ్ దాస్, నర్సింగ్, ప్రకాష్, శంకర్, చంద్రయ్య, సున్నం నారాయణ, గోపాల్, రాజా, జోషేఫ్, నాయుడు, భాగ్యరాజ్, శైలేష్, సుజాత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ అప్రజాస్వామికం.. మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు...





**కూకట్ పల్లి మార్చి 16 వెలుతురు:**
మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంతకుంట్ల జగదీష్ రెడ్డిపై అసెంబ్లీలో విధించిన సస్పెన్షన్ను ఎత్తివేయాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు డిమాండ్ చేశారు. ఆదివారం శేర్లింగంపల్లి నియోజకవర్గం లో వివేకానంద నగర్ డివిజన్రిక్షా పుల్లర్స్ కాలనీ లో బిఆర్ఎస్ నాయకులు మాధవరం రంగారావు ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాధవరం రంగారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పక్షాన ప్రజా గొంతుకై తనదైన శైలిలో రైతుల కోసం గళం విప్పిన జగదీశ్వర్ రెడ్డి నీ సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసే నిరసనలకు మాత్రం పోలిసులు అనుమతిస్తూ వారి సమక్షంలో దిష్టిబొమ్మలు దగ్ధం చేయించారు అని రంగారావు ఆరోపించారు. శాంతియుతంగా బిఆర్ఎస్ చేపట్టిన నిరసన ని పోలీసులు అడ్డు కుంటున్నారని మాధవరం రంగారావు ఆగ్రహించారు. కాంగ్రెస్ పార్టీ ఇదే ధోరణిలో ముందుకి వెళ్తే తగిన గుణపాఠం చెప్తామని రంగారావు హెచ్చరించారు. అనంతరం రవీంద్ర భారతిలో ఉపాధ్యాయుల నియామక పత్రంలో ఉపాధ్యాయుల ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను స్టేటస్ నుండి స్ట్రెచర్ నుండి మార్చురీ కి వెళ్తారని చేసిన అనుచిత వ్యాఖ్యలపై, మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేసిన నేపథ్యంలో జగదిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల పెద్ద భాస్కర్, మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, బాబు, సత్యనారాయణ, యశ్వంత్, జగదీష్ గౌడ్, బాబు, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్ లో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..



**కూకట్ పల్లి మార్చి 16 వెలుతురు:**
టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రిక్షా పుల్లర్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి రాజు మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ దళితుడు అయినందునే ఉన్నతవర్గాల ఎమ్మెల్యేలు అతని పోడియంపై విరుచుకుపడి అగౌరవపర్చడం సరికాదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సభా మర్యాదలు పాటించకుండా స్పీకర్ ను ఎమ్మెల్యేలను అనుచితంగా మాట్లాడడం సరికాదన్నారు. వెంటనే జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



# దుబ్బాక గ్రామ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముందు నిరసన దీక్ష

- పంచాయతీ పాలకవర్గాలు లేక పడకేసిన రామ పాలన పాలన
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 16**
దుబ్బాక గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో దీర్ఘకాళికంగా పేరు కుపోయిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని, సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ దీక్షలో కూర్చున్న గ్రామ నాయకత్వానికి దండలు వేసి, అనంతరం మాట్లాడుతూ గ్రామ పరిధిలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు,



రేషన్ కార్డులు, పింఛన్ అందించి ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. ఆలాద్రి నుండి గ్రామ అంగన్వాడి కేందం వరకు రోడ్డు గుంతలమాయంగా మారిందన్నారు.వెంటనే సీసీ రోడ్డు నిర్మించాలని అన్నారు. దుబ్బాక నుండి జనంపల్లి వరకు బిటి రోడ్డు నిర్మించాలని, నీర్నెంల, కొత్తగూడెం, దుప్పల్లి రోడ్లని మెటల్ రోడ్లుగా మరమత్తు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్వాడి, డీలర్ పోస్టులను భర్తీ చేయాలని, నిరూపయోగంగా ఉన్న గోపాల మిత్ర భవనాన్ని ఉపయోగంలోకి, తీసుకురావాలని అన్నారు.అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజి నిర్మాణం చేయాలన్నారు. మార్కెట్ యార్డుకు శాశ్వత స్థలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. బెల్టు షాపులను నియంత్రించి, రామన్నపేట నుండి అమ్మనబోలు వరకు బిటి రోడ్డును పునఃనిర్మించి బస్సును పునరుద్ధరించాలని, డిమాండ్ చేశారు.మండల ప్రజా సమస్యలపై జరిగే పాదయాత్రలో దుబ్బాక గ్రామ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెలతామని పరిష్కరించకుంటే ప్రజలతో ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు నీల అయిలయ్య, మాజీ ఉప సర్పంచ్ మేడి గణేష్, శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్,సీనియర్ నాయకులు గట్టు నర్సింహా, గట్టు గోపయ్య, డి.వై.ఎఫ్.ఐ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు గుండాల అనీల్, గాదె రాజ్ కుమార్,శాఖ సహాయ కార్యదర్శి కంబాలపల్లి మత్యగిరి,గాదె పరమేష్,కంబాలపల్లి శ్రీశైలం,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, గట్టు మహేష్, కొమ్ము నాగరాజు, జ్యోతి బసు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డిపల్లి కాల్వ కల్వవర్టులు పునః నిర్మించాలి

సిపిఎం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 16**
కొమ్మాయిగూడెం గ్రామంలో ధర్మారెడ్డి పల్లి కాల్వపై నాస్తీరకంగా నిర్మించిన కల్వర్టులను పునఃనిర్మించి ఫీడర్ ఛానల్ ద్వారా కొమ్మాయిగూడెం చెరువు నింపాలని సిపిఎం శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధర్మారెడ్డిపల్లి కాల్వను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ కాల్వపై గతంలో నిర్మించిన కలవర్టులు నాస్తీరకంగా నిర్మించాగా శిదిలావస్థకు చేరి కూలి పోయాయాన్నారు.గ్రామం మీదుగా ధర్మారెడ్డి పల్లి కాల్వ పోతున్న చెర్వులోకి ఫీడర్ ఛానెల్ లేకపోవడజంతో తరచూ క్రింది గ్రామాల రైతులతో వివాదాలు జరుగుతున్నాయాన్నారు. కాల్వలోకి నీరు రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోతున్నాయాన్నారు. వెంటనే సమస్య పరిష్కరించాలని అన్నారు.సిపిఎం మండల వ్యాప్తంగా చేసే ప్రజా చైతన్య పాదయాత్రలో ధర్మారెడ్డిపల్లి కాల్వ బాధిత రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొట్లచెరువు నాగయ్య,ఎర్ర రవీందర్,అంతటి నరసింహ, అంతటి సత్తయ్య, గుణగంటి మల్లేశం,శానగొండ రాము, జల్లెల మల్లేశం,ఆకిటి మల్లేశం,ఆకిటి శ్రీను, అవనగంటి శేఖర్,దావనూరి ప్రశాంత్,జల్లెల నాగరాజు, జల్లెల శివకుమార్, గోలి ఉత్తేజు,జాల నరసింహ, తీర్పాల లింగయ్య,కొండగడప నాగేష్, కొండగడప శేఖరు, మోట శీను,పర్ని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పట్ల ఆశిసచ్చితంగా మాట్లాడిన మాటలకు నిరసన తెలిపిన సంస్థాన్ కాంగ్రెస్ నాయకలు



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చ్ 16:**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ పిలుపు తో మొన్న అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను ఆగర్వపరిచినందుకు నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి, చిలుకూరి శ్రీనివాస్, ఎరుపుల సుదర్శన్, కురిమిద్ద గోపాల్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పల నాగరాజు, మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బడుగు శ్రావణ్, పానుగోతు బాలు నాయక్, సుర్వి ముత్యాలు, అందే యాదయ్య యాదవ్, గునిగంటి రాజు గౌడ్, దూసరి వెంకటేష్ గౌడ్,బద్దుల యాదగిరి యాదవ్, చిలువేరు అంజయ్య పాల, పెద్దగోని కిష్టయ్య గౌడ్, గంటిల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డికి కాలనీ అసోసియేషన్ వినతి

**రంగారెడ్డి ఎల్.బి.నగర్ మన్సురాబాద్ డివిజన్ వెలుతురు మార్చ్ 16:**
మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో ట్రాన్స్ఫార్మర్ లేక నూతనంగా ఇండ్లు కట్టుకునే వారికి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు కరెంటు మీటర్ల పర్మిషన్ ఇవ్వకుండా కాలనీ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈరోజు శ్రీకృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు కుందేటి మురళి యాదవ్,సంస్థాన్ నారాయణపురం బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ని కలిసి కాలనీలో వెంటనే కరెంటు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. దానికి స్పందించిన కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి గారు ఈనెల 18వ తారీకు మంగళవారం ఉదయం ఏడు



గంటలకు కాలనీని సందర్శించి ఆ యొక్క సమస్యను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్సురాబాద్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి, శ్రీకృష్ణ నగర్ కాలనీ వాసులు భరతమాత కాన్సెప్ట్ స్కూల్ అధినేత బ్రహ్మయ్య,బత్తుల లింగస్వామి గౌడ్,శాగ చంద్రశేఖర్ రెడ్డి,గోధుమ గడ్డ వెంకటరెడ్డి,మునగాల రాజశేఖర్ రెడ్డి,వంటల గణేష్ యాదవ్,సుర్వి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# బీఆర్ ఎస్ నాయకుల దిష్టి బొమ్మల దగ్ధం దురదృష్టకరం: సుర్వి యాదయ్య గౌడ్

**వెలుతురు, యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 16:**
జగదీశ్వర్ రెడ్డి ,కేటీఆర్ దిష్టి బొమ్మలు దగ్ధం చేయటం హేయమైన చర్య అని భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు, ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు,



చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులను అడుగుతున్నా మీరు జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ ల దిష్టిబొమ్మలు దగ్ధం చేయుట వెనుక అసెంబ్లీలో మీ ప్రభుత్వాన్ని 420 హామీల పైన నిలదీసినందుకే అని యాదయ్య గౌడ్ విమర్శించారు,రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని రైతు భరోసా మూడు ఎకరాల వరకే వేశారని అడిగినందుకా మీరు దిష్టిబొమ్మలు దగ్ధం జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ ని అనుచిత వ్యాఖ్యలు చేశారని సస్పెన్షన్ చేశారు కానీ అసెంబ్లీలో ఆ రికార్డులు పరిశీలించమని అడిగిన రికార్డులు పరిశీలించలేదన్నారు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేని నిస్సహాయత స్థితిలో ఉండి ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే మీరు దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తున్నారా మా కేటీఆర్ హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ లో పారాసిటమాల్ టాబ్లెట్లు కూడా అందుబాటులో లేని పరిస్థితులను తెలంగాణ ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగాచూపించినందుకా అని యాదయ్య గౌడ్ అన్నారు, బీఆర్ ఎస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మ దగ్ధం చేయడం పై ఆయన స్పందించి మీరు అధికార పార్టీలో ఉన్నారా ప్రతిపక్షంలో ఉన్నారా అంటూ సోయి లేకుండా ప్రతిపక్ష పార్టీ నాయకుల దిష్టిబొమ్మలు దగ్ధం చేయటం ఈ దేశ చరిత్రలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీకే చెల్లుబాటు అయిదని విమర్శించారు,ఇప్పటికైనా చర్యలను మానుకొని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని ప్రభుత్వాన్ని యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు,

# లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన జాంబవ మహాసేన నీరునెముల



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 16:**
మండలం నీరునెముల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ, గతవారం అకాల మరణం పొందింది. నోముల లక్షమమ్మ కుటుంబానికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన జాంబవ మహాసేన నీరునెముల, ఈ సందర్భంగా జాంబవ మహాసేన నాయకులు మాట్లాడుతూ, జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరు పేదలకు అండగా ఉండి, నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తామని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, నోముల చిరంజీవి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, చిప్పలపల్లి రవీందర్, నోముల నారాయణ, నోముల సుదర్శన్, ముత్యాల శివ, నోముల విష్ణు, నోముల నరసింహ, నోముల మురళి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 16**
మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన బజ్జూరి నరసింహ కుమారుని వివాహము శ్రీ ఎం ఎస్ గార్డెన్ లో జరగగా, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే పల్లివాడ గ్రామానికి చెందిన మంద చంద్రయ్య కుమార్తె వివాహము శ్రీ లక్ష్మీ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,గాదే పారిజాత, జిల్లా నాయకులు కన్నెబోయిన, బలరాం ఎస్కే చాందు, టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు మామిళ్ల అశోక్, మాజీ ఉపసర్పంచులు బత్తిని మహేష్, నాంపల్లి లింగయ్య, నాయకులు మారోజు అనంత చారి మామిళ్ళ కుమార్, ఆవెన గంటి నరసింహ, పులిపలుపుల వీరస్వామి, కళ్లెం స్వామి, మంద ఉదయ్, కర్రె శీను, నాగరాజు, అశోక్, మత్స్యగిరి, ప్రదీప్ శీను, మల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# నూతన వధూవరులకు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మి గౌడ్ ఆశీర్వాదం



**కేసముద్రం, వెలుతురు మార్చి 16 :**
కేసముద్రం మండలం హరిహర గార్డెన్స్ లోని మాజీ పీసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ దస్రు నాయక్-సునీత దంపతుల కుమార్తె నందిని వివాహము బాలకృష్ణ తో జరగగా ఈ వివాహ మహెూత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... వివాహం మన సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన పర్వదినమని, వధూవరులు తమ వైవాహిక జీవితంలో పరస్పర విశ్వాసం, ప్రేమ,సమన్వయం వంటి విలువలను పాటించి, వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,కొంతం శ్రీను, సామ సుధాకర్ రెడ్డి,గుజ్జునూరి బాబురావు, వేల్పుల రాజు యాదవ్ బండారి మధు తదితరులు పాల్గొన్నారు.



ఎలగల గూడెం సిపిఐ గ్రామ శాఖ నాయకుడు కట్కూరు సైదులు కుమార్తె వివాహం ఆదివారం మునుగోడు లోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగింది, ఈ వేడుకలో సిపిఐ నాయకులు విధుల కంటి కైలాసం గౌడ్, టి వెంకటేశ్వర్లు యాదవ్, ఎలగలగూడెం మాజీ సర్పంచ్ సురిగి చలపతి గౌడ్, గోపగోని ఉదయ్, మాధగోని విజయ్ తదితరులు పాల్గొన్నారు
మునుగోడు వెలుతురు మార్చి 16:

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ను సన్మానించిన గుట్టకింది తండా వాసులు




**వెలుతురు, సూర్యాపేట జిల్లా, మార్చి 16:**
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం సూర్యనాయక్ తండా గ్రామ ఆవాసం గుట్టకింది తండాకు రూ.ఒక కోటి 20 లక్షల వ్యయంతో మాజీ ఎమ్మెల్యే కిశోర్ సహకారంతో బీటి రోడ్డు నిర్మించినందుకు ఆదివారం నాడు ఆయన ను ఘనంగా తండావాసులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తండా వాసులు మాట్లాడుతూ తమ తండాకు గత ప్రభుత్వంలో రోడ్డు లేకపోవడంతో బీటీ రోడ్డు నిర్మాణం మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ సహకారంతో వేయించడం జరిగిందని వారికి ధన్యవాదాలు తెలిపి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ను అభినందించినట్లుగా తెలిపారు,

## జహీరాబాద్ శాంతినగర్ హనుమాన్ మందిర్ అధ్యక్షునిగా ఎన్నికైన వెంకట్ సాగర్



**జహీరాబాద్ వెలుతురు మార్చి 16:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం శాంతినగర్ హనుమాన్ మందిరం నూతన ఆలయ కమిటీ ఆదివారం నాడు ఎన్నుకోవడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు, అధ్యక్షులుగా వెంకట సాగర్, ఉపాధ్యక్షులుగా కృష్ణమాచారి, గొల్ల నాగన్న, సెక్రెటరీగా ధన్నారం మాణిక్యం, కోశాధికారిగా గాజుల మోహన్, న్యాయ సలహాదారులుగా, మఠం విశ్వనాథం, అడ్వకేట్ జగదీష్ ఎన్నుకోవడం జరిగింది హనుమాన్ మందిర్ కమిటీ సభ్యులు తెలియజేశారు. నూతన కార్యవర్గంలో ఉన్న సభ్యులు అందరు తమవంతు సహకారాన్ని అందించి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ నాయకులు ముజఫ్ఫర్ అలీ ఇంట్లో జరిగిన ఇఫ్తార్ విందులో హాజరైన మాజీ చైర్మన్



**జహీరాబాద్ వెలుతురు మార్చి 16:**
ఇఫ్తార్ విందులతో పరమత సహనం పెంపొందుతుందని, 15 గంటల పాటు పవిత్రమైన ఉపవాస దీక్షను భక్తిశ్రద్ధలతో ఉండి సాయంత్రం అంకుటిత దీక్షను అందరితో కలిసి విరమించడంతో ఉపవాసం యొక్క గొప్పతనం అందరికి తెలియడంతో పరమత సహనం పెరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మాజీ ఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ అన్నారు. శనివారం రాత్రి కోహిర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మీర్ ముజఫ్ఫర్ అలీ స్వగృహంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, మండల తహేసిల్దార్ బాలశంకర్, కోహిర్ సబ్ ఇన్స్ పెక్టర్ గోపతి సతీష్ వర్మ లు హాజరయ్యారు. వారికి ముజఫ్ఫర్ అలీ పూలమాల శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహేసిల్దార్ బాలశంకర్ మాట్లాడుతూ ఇలాంటి వేదికల ద్వారానే మనం ఐక్యంగా ఉంటున్నామని, ముస్లింలు 5 పుటలు నమాజ్ పాటించి 15 గంటలు ఎలాంటి పానీయాలు, ఆహారం బూజించకుండా ఉండటం మాములు విషయం కాదని, ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన ముజఫ్ఫర్ అలిని అభినందిస్తున్నని అన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి అబ్దుల్ హన్నన్ జావిద్, మొహమ్మద్ హమేద్, మొహమ్మద్ రఫియోద్దీన్, సయ్యద్ రాయిస్, అస్లాం జైది, పాత్రికేయులు తయ్యబ్ అలీ, అబ్దుల్లా సిద్దిఖీ, మ్యాతరి తుల్జారం, జాహెద్ అలీ, మొహమ్మద్ విలయత్, నాయకులు మొహమ్మద్ నవిద్, మొహమ్మద్ మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలలో ముగ్గురు సంతానం ఉన్న వారిని పోటీ చేయడానికి అవకాశం కల్పించాలి

- **దావ శ్రీనివాసులు డిమాండ్**



**హైదరాబాద్ వెలుతురు న్యూస్ మార్చి 16:**
స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి లకు పోటీ చేయడానికి ముగ్గురు సంతానం ఉన్న వ్యక్తులను అర్హులుగా ప్రకటించాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు దావ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారి బృందం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బీసీ జనాభాలో ఎక్కువ శాతం ముగ్గురు సంతానం ఉన్నవారు ఉండడం వల్ల రాజకీయాలలో పోటీ చేయుటకు అవకాశం లేని కారణంగా వారు రాజకీయాలకు దూరమవుతున్నారని తద్వారా బీసీలలో రాజకీయ చైతన్యం తగ్గిపోతున్నదని ఈ విషయాన్ని గుర్తించి చట్టసభలో గతంలో ఉన్న జీవోను రద్దు చేపించుటకు తన గొంతును వినిపించాలని మల్లన్న వారు కోరారు. వారి విజ్ఞప్తి మేరకు మల్లన్న స్పందిస్తూ ఆనాడు జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని తీసుకున్న నిర్ణయం అని ఈరోజు ఆ పరిస్థితి లేదని జనాభా రేటు పడిపోతున్న తరుణంలో ఖచ్చితంగా ముగ్గురు పిల్లలు ఉన్న వారికి పోటీ చేసే అవకాశం కల్పించుటకు నా వంతు ప్రయత్నం చట్టసభలో నా గొంతును వినిపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు ముడిగ వెంకటయ్య యాదవ్, మాజీ సర్పంచులు అమర్నాథ్ గౌడ్, మరల వెంకటయ్య యాదవ్, అనంతుల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

**వెలుతురు, సంస్థాన్ నారాయణపురం మార్చి 16:**
సంస్థాన్ నారాయణపురం మండలం జనగం గ్రామానికి చెందిన అమనగంటి తిరుమలేష్ వివాహం వావిళ్ళ పల్లి ఏ ఎల్ గార్డెన్ లో జరుగగా నూతన వధూవరులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్, ఉప్పల లింగ స్వామి. జిల్లా నాయకులు ముద్దంగుల నరసింహ లు ఆశీర్వదించారు, ఈ వివాహ వేడుక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణపురం మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు, జనగాం మాజీ ఎంపీటీసీ మెగావత్ అనిత బిచ్య నాయక్, గంగమ్మల తండా మాజీ సర్పంచ్ కోర్ర సునీత రాజు, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,



గునిగంటి రాజు గౌడ్, మాలగోని శంకర్ గౌడ్, లోడే రఘుగౌడ్, మంచాల దశరథ, బైకని కృష్ణ యాదవ్, నాతి లక్ష్మణ్ గౌడ్, పులగొని వెంకటేష్, శనిగల సైదులు గౌడ్, ఉపాధ్యాయులు భద్ర బోయిన నరసింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు,

# మాదిగలకు న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత

అబ్రహం మాదిగ




**జహీరాబాద్ వెలుతురు మార్చి 16:**
ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు అలిగి శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ జహీరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో 5వ రోజు జె సుందర్ రాజ్, డి అనిల్ కుమార్ లు దీక్షను పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్రహం మాదిగ ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... జెడ్పీటీసీ స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు తన ఎదుగుదలకు కారణం మాదిగలే అని అనేక సభల్లో మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేయడాన్ని తన నైతిక బాధ్యతగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మాదిగల వల్ల రేవంత్ రెడ్డికి లాభం జరిగిందే తప్ప రేవంత్ రెడ్డి వల్ల మాదిగలకు ఒరిగింది ఏం లేదు. అయితే ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేసిందని అన్నారు. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురాకముందే గ్రూపు -1 గ్రూప్ -2 గ్రూప్ -3 , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మొదలగు పరీక్షల ఫలితాలు విడుదల చేసి మరొకసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందని అన్నారు. మాదిగలకు మాటలు చెప్పి మాలలకు ఉద్యోగాలు దోచిపెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దీక్షను విరమింప జేసినవారు కంతి పవన్ కుమార్, ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పిఎస్ జహీరాబాద్ ఇంచార్జి, జైరాజ్ ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, టీంకు మాదిగ ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు, సుకుమార్ మాదిగ, నగేష్, వసంత్, ఏం సుధాకర్, అబ్రహం, ప్రకాష్, మహేందర్, సతీష్, పవన్, ప్రశాంత్, రూబెన్, ఏలీయా, ధనరాజ్, దయానంద్, కె సుధాకర్, దేవదాస్, మాణిక్, సుందర్, అర్ మాణిక్, అరుణ్, సిద్ది రాములు మాదిగలు పాల్గొన్నారు..

# రాజీవ్ యువ వికాసం పథకంతో గిరిజన అభ్యున్నతికి తోడ్పాటు

- **రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ నాయక్...**

**జహీరాబాద్ వెలుతురు మార్చి 16:**
కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పెద్దపీట వేస్తూ రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో 3 లక్షల ఆర్థిక సహాయం అందించడంపై కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రీనివాస్ నాయక్ హర్షం వ్యక్తం చేస్తు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ దేశం స్వాతంత్రం నాటి నుంచి ఇప్పటివరకు గిరిజనులకు అండగా నిలిచిన ఏకైక పార్టీ, ప్రభుత్వం కాంగ్రెస్ ఏ అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ఆన్లైన్లో దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఇది ఏప్రిల్ 5 వరకు గడువు



ఉందని, కావున యువకులు దరఖాస్తు చేసుకొని స్వయం ఉపాధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రేవంత్ రెడ్డి ఫెయిల్డ్ సీఎం అనిపించుకోవడం ఒక అన్నగా బాధ కలిగించింది: కేఏ పాల్

**వెలుతురు, హైదరాబాద్ , మార్చి 16:**
ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి 15 నెలల వ్యవధిలోనే ఫెయిల్డ్ సీఎంగా ముద్ర వేయించుకోవడం ఓ అన్నగా తనను బాధించిందని అన్నారు. “తమ్ముడూ రేవంత్ రెడ్డీ... ఇప్పుడే న్యూస్ లో చూశాను. ఈరోజు నువ్వు మీడియా రిపోర్టర్స్ ని అటాక్ చేయడం, అంతేకాకుండా 10 సంవత్సరాల వరకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని చెప్పడం చూశాను. ఇవాళ కనీసం తాగటానికి మంచి నీళ్లు లేవు. అమీర్ పేటలో నీళ్ల కోసం ట్యాంకర్ ని తెప్పించుకుంటున్నాం. హైదరాబాదులో కోటి 20 లక్షల మంది ఉన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ఉన్నారు. ఇప్పుడు మార్చి లోనే నీళ్లు లేవంటే మరి ఏప్రిల్, మే, జూన్ లో పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించు. ఇప్పుడు నువ్వు ఏదో భారత్ సమిట్ పెడితే ఎవరు వస్తారు? ఒక్కసారి అర్థం చేసుకో... దేవుడు మనల్ని ఎందుకు కలిపాడు? నేను పోటీ చేయకుండా వరంగల్లో నీకు ఎందుకు మద్దతు ఇచ్చాను...? రాష్ట్రాన్ని బాగు చేయడానికి, అప్పులు తీర్చడానికి, అభివృద్ధి చేయడానికి, మంచి చేయడానికి... మరి నువ్వేం చేస్తున్నావ్...? బీజేపీ వాళ్ళని గెలిపిస్తున్నావ్... అలాగే రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ కి మూటలు మోస్తున్నావ్ అని అందరూ చెబుతున్నారు. ఇప్పుడు దోచుకోవడం, దాచుకోవడం, పంచిపెట్టడమేనా లేదా ప్రజల మీద ధ్యాస ఉందా? నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారు... రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు... మంచి నీళ్ల కొరత ఏర్పడుతోంది... విద్యా, వైద్యం అన్నది కనిపించట్లేదు ఈ కొద్ది కాలంలోనే నువ్వు ఇంత ఫెయిల్డ్ ముఖ్యమంత్రి అయితే ఒక అన్నగా, ఒక శాంతి దూతగా, నీ అడ్వైజర్ గా నాకు ఎంత బాధేస్తుంది?” అంటూ కేఏ పాల్ వ్యాఖ్యానించారు.

# టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మేడి యాదయ్య మృతి



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 16**
బోగారం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి యాదయ్య ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు తుది శ్వాస విడిచారు. వారి కుటుంబ సభ్యులను రామన్నపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ బద్దల ఉమా రమేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు బొడ్డుపల్లి రాజు, గోగు వెంకటరమణ, మాజీ వార్డ్ నెంబర్ అంతటి మల్లేష్, మధ్యపురి సత్యనారాయణ, చెరుకు రాజు, కోనూరు శ్రీకాంత్, కోనూరు నాని, మేడి కృష్ణ, మాజీ ఎంపిటిసి మేడి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- **సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 16**



రైతులకు అందిస్తున్న పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట సహకార సంఘ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘంలో ఆదివారం నాడు ఆయన మాట్లాడుతూ, రుణమాఫీ అయిన అన్నదాతలకు కొత్త రుణాలు మరియు కొత్తగా కావలసినవారు, కూడా ఈనెల 20వ తేదీ వరకు రుణాలు పొందాలని, కావున అవసరం ఉన్న రైతులు గడువులోపు సరియైన పత్రాలు జతచేసి రుణాలు పొందాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

- **2000 -2001 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు**



**చిట్యాల వెలుతురు న్యూస్ మార్చి 16**
గుండ్రంపల్లి గ్రామం పదో తరగతి చదివిన విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో నిర్వహించారు. చిన్ననాటి స్నేహితులు, అందరూ ఒకే వేడుక పైన అందరూ కలిసి, చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అందరూ సంతోషంగా, ఆనందంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు.


## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు దావ శ్రీనివాసులు







**చింతపల్లి వెలుతురు న్యూస్ మార్చి 16:**
చింతపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు దావ శ్రీనివాసులు గారు చింతపల్లి మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఉప్పరమోని కిరణ్ ముదిరాజు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో చింతపల్లి మండల అధ్యక్షులు సముద్రాల నగేష్, జిల్లా నాయకులు కుక్కడపు రామకృష్ణ, గొడుగు శ్రీనివాస్, శేఖర్ శివకుమార్ మరియు మండల బిజెపి నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. కురుమ పల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త మెరుగు రవి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట ముడిగ వెంకటయ్య యాదవ్, సర్పంచులు బొడ్డు శ్రీనివాస్, మరల వెంకటయ్య యాదవ్, అమర్నాథ్ గౌడ్, వనం శేషు, మహేష్ గౌడ్ మరియు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బిజెపి రాష్ట్ర ఎస్సిమోర్చా కార్యవర్గ సభ్యులు చౌటుప్పల్ నివాసి ఉబ్బు జయమ్మ-బిక్షపతి గార్ల ప్రథమ పుత్రిక చి.ల. సౌ భగవతి నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కంటి సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్
**చౌటుప్పల్ వెలుతురు మార్చి 16:**

## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...









**కరీంనగర్ వెలుతురు మార్చి 16:**
మాధవ సేవ సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున స్థానిక కిసాన్ నగర్ బస్తి లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి శిబిరంలో కరీంనగర్ ప్రముఖ ఈ ఎన్ టి స్పెషలిస్టు వైద్యులు, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి డాక్టర్ రవి కాంత్ , డాక్టర్ జయప్రకాష్ , డాక్టర్ ప్రమోద్ , చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ విజయ్ , డాక్టర్ సందీప్ , డెర్మటాలజీ డాక్టర్ వికాస్ లాహోటి , ఆర్ఎంఓ డాక్టర్ నవీన్ , జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శేష శైలజ , డాక్టర్ గంగాధర్ , డాక్టర్ సందీప్ , మేడికో చక్రవర్తుల సుబ్రహ్మణ్యం లు పాల్గొని వారి వైద్య బృందంతో శిబిరంలో ఉచిత వైద్య సేవలు అందించారు.వైద్య శిబిరంలో ప్రధానంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు . అలాగే రక్త పరీక్షలు నిర్వహించి మధుమేహ మోతాదులను తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ చక్రవర్తుల రమణాచారి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎండ తీవ్రతలు విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు అశ్రద్ధ నిర్లక్ష్యం చేయవద్దని, వైద్యుల సలహాలు, సూచనల ప్రకారం నడుచుకుంటూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కూర తిరుపతి తోపాటు , రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ సహావ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళి, మాధవ సేవ సమితి కరీంనగర్ సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్, సభ్యులు నగనూరి చంద్రశేఖర్ , బోయిని పురుషోత్తం , రాష్ట్రీయ స్వయం సేవక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డొమినికన్ రిపబ్లిక్ లో భారత సంతతి విద్యార్థిని అదృశ్యం... బీచ్ లో లభ్యమైన దుస్తులు

**వెలుతురు, న్యూ ఢిల్లీ , మార్చి 16:**



డొమినికన్ రిపబ్లిక్ దేశంలో వారం క్రితం అదృశ్యమైన భారత సంతతి విద్యార్థిని సుదీక్ష కోనంకి సంబంధించిన దుస్తులు స్థానిక పుంటా కానా బీచ్‌లో లభ్యమయ్యాయి. స్థానిక మీడియా కథనాల ప్రకారం, సుదీక్ష కోనంకి ధరించినట్లు భావిస్తున్న దుస్తులు ఒక లాంజ్ కుర్చీ వద్ద గుర్తించారు. ఇసుకలో కూరుకుపోయిన దుస్తులు, వాటి పక్కనే లేత గోధుమ రంగు చెప్పులు ఉన్నాయి. సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలించి చూస్తే... సుదీక్ష ధరించిన దుస్తులను ఇవి పోలి ఉన్నాయి. నిఘా కెమెరాల్లో ఆమెతో చివరగా కనిపించిన వ్యక్తి జోషువా రీబ్‌ను పోలీసులు విచారిస్తున్నారు. డొమినికన్ అధికారులు సుదీక్ష కోనంకి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అమెరికాలోని వర్జీనియాకు చెందిన భారతీయ సంతతికి చెందిన 20 ఏళ్ల సుదీక్ష తన స్నేహితులతో కలిసి డొమినికన్ రిపబ్లిక్ దేశానికి విహారయాత్రకు వెళ్లింది. మార్చి 6న సాయంత్రం 4 గంటల ప్రాంతంలో అదృశ్యమైనట్లు ఆమె స్నేహితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరా ఫుటేజీలో సుదీక్ష, మిన్నెసోటాలోని సెయింట్ క్లౌడ్ స్టేట్ యూనివర్సిటీలో సీనియర్ అయిన 22 ఏళ్ల జోషువా రీబ్‌తో కలిసి బీచ్ దగ్గర మార్చి 6 తెల్లవారుజామున 4.15 గంటలకు నడుస్తూ కనిపించింది. ఒకానొక సమయంలో వారిద్దరూ చేతులు పట్టుకుని ఉన్నారు. వారికి సమీపంలోనే సుదీక్ష ఫ్రెండ్స్ కూడా ఉన్నారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం, ఆమె స్నేహితులు హోటల్‌కు తిరిగి వెళ్లగా... సుదీక్ష, రీబ్ మాత్రం బీచ్‌లో ఉండిపోయారు. రిసార్ట్‌లో విద్యుత్ అంతరాయం కారణంగా నిఘా కెమెరాలు పనిచేయకపోవడంతో అందుకు సంబంధించిన ఫుటేజ్ లభ్యం కాలేదు. అటు, విచారణలో రీబ్ పోలీసులకు పొంతనలేని సమాధానాలు చెప్పాడు. సుదీక్షను అలల నుంచి రక్షించానని, ఆమె స్పృహ కోల్పోయిందని తెలిపాడు. దీంతో రీబ్‌ను పోలీసులు నిఘాలో ఉంచారు. అతని కదలికలపై నిఘా పెట్టారు. అయితే రీబ్‌ను ఇంకా అనుమానితుడిగా పరిగణించలేదు. మరోవైపు రీబ్‌ను పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా నిర్బంధించారని, అధికారిక అనువాదకుడు లేకుండానే విచారించారని రీబ్ తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ కేసులో న్యాయం జరగాలని వారు కోరుతున్నారు. సుదీక్ష అదృశ్యమై 8 రోజులు గడుస్తుండటంతో పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఆమె ఆచూకీ తెలిపిన వారికి బహుమతి ఇస్తామని ప్రకటించారు. సుదీక్ష 5 అడుగుల 3 అంగుళాల పొడవు, నల్లటి జుట్టు, గోధుమ రంగు కళ్ళు కలిగి ఉంటుందని పోస్టర్లలో పేర్కొన్నారు.

# ఎన్టీఆర్, కోట్ల, నీలం, కాసు పేర్లను తొలగించే దమ్ముందా?




- దమ్ముంటే సీఎం నా సవాల్ పై స్పదించాలి
- పొట్టి శ్రీరాములు చేసిన తప్పేంది?
- ఆయన దేశభక్తుడు, స్వాతంత్ర్యం కోసం అనేకసార్లు జైలుకు పోయినోడు
- హరిజనులను ఆలయాల్లోకి ప్రవేశం కల్పించాలని పోరాడిన వ్యక్తి
- అట్లాంటి దేశభక్తుడిని అవమానిస్తారా?
- కాంగ్రెస్ దళిత వ్యతిరేకి... ఆర్యవైశ్య వ్యతిరేకి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఆ పార్టీ నాయకులే ఓడించారు
- బీజేపీ అభ్యర్థిని కార్యకర్తలే గెలిపించుకున్నారు
- ఇదే విషయం నరేందర్ రెడ్డికి చెప్పిన
- రాబోయేది బీజేపీ ప్రభుత్వమే
- స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించే బాధ్యత తీసుకుంటాం
- కష్టపడే కార్యకర్తలకు టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుంటాం
- తెలంగాణను కాంగ్రెస్ శ్రీలంకలా మారుస్తోంది
- రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలన కొనసాగుతోంది
- 15 నెలల్లోనే లక్షన్నర కోట్ల అప్పు చేసి...ప్రజలపై భారం మోపుతోంది
- రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు భారం మోపబోతున్నారు
- బీజేపీ ఇమేజ్ ను దెబ్బతీసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నయ్
- రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా ఆశ్చర్యం లేదు
- అర్బన్ నక్సల్స్ చేతిలో కులగణన డేటా
- 15 నెలల్లో రూ.లక్షన్నర కోట్ల అప్పు చేస్తారా?
- బీజేపీ అధికారం లోకి రాగానే కాంగ్రెస్, బీఆర్ఎస్ లెక్కలు తెలుస్తాం
- పార్టీ కట్టుదాటితే ఉపక్షించే ప్రసక్తే లేదు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్....
- సిరిసిల్ల జిల్లాలో బీజేపీ ఆత్మీయ సమ్మేళనానికి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు
- వేలాది మందితో ర్యాలీ నిర్వహించిన బీజేపీ జిల్లా నాయకత్వం

**సిరిసిల్ల జిల్లా వెలుతురు మార్చి 16:**
తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. “పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తుడు. దేశ స్వాతంత్ర్యం కోసం అనేకసార్లు జైలుకు పోయినోడు. హరిజనులను ఆలయాల్లోకి ప్రవేశం కల్పించాలని ఉద్యమించి శాసనం చేయించినోడు. శ్రీరాములు లాంటోళ్లు 10 మంది ఉంటే ఎప్పుడో స్వాతంత్ర్యం తెచ్చేటోడినని అన్నారంటే ఆయన గొప్పతనం అర్థం చేసుకోవాలి. అట్లాంటి నేత పేరును తొలగించి అవమానిస్తారా?” అని మండి పడ్డారు. ఈ సందర్భంగా సీఎంకు సవాల్ విసిరారు. “ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరాములు పేరు తొలగించారు. మరి ఆ మూలాలున్న ఎన్టీఆర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి పేరిట అనేకం ఉన్నాయి. వారి పేర్లను కూడా తొలగిస్తారా?”అని సవాల్ విసిరారు. బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా రెడ్డబోయిన గోపీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పట్టణ కేంద్రంలో ఆత్మీయ సమ్మేళం నిర్వహించారు. వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహంచారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో బండి సంజయ్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పై నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే....

కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యుల వ్యతిరేక పార్టీ. దళిత వ్యతిరేక పార్టీ. పొట్టి శ్రీరాములు జయంతి ఈరోజు. ఆయన గొప్ప దేశభక్తుడు. స్వాతంత్ర్య సమరయోధుడు. హరిజనులకు దేవాలయాల్లో ప్రవేశం కల్పించాలని ఉద్యమించి శాసనం చేయించిన నాయకుడు. ఆంధ్ర రాష్ట్రం కోసమే కాదు.... దేశ స్వాతంత్ర సమరంలో పాల్గొని అనేకసార్లు జైలుకు పోయిన నాయకుడు. పొట్టి శ్రీరాములు లాంటి వాళ్లు నా వెంట 10 మంది ఉంటే చాలు... దేశానికి ఎప్పుడో స్వాతంత్ర్యం తెచ్చేవాడనని మహాత్మాగాంధీయే చెప్పారంటే ఆయన గొప్పతనం అర్థమవుతుంది. మద్రాస్ రాష్ట్రం నుండి ఆంధ్రను వేరు చేయాలని ఉద్యమించారే తప్ప ఏనాడూ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడలేదే.. అట్లాంటి మహనీయుడి పేరును తొలగించి తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలనుకోవడం దుర్మార్గం. సురవరం పట్ల మాకు అభ్యంతరం లేదు. గొప్ప వ్యక్తే. మంచి రచయిత. తెలుగు భాష ఉద్ధరణ కోసం పాటుపడ్డారు. ఇయాళ ఆయన బతికుంటే సీఎం చేసిన పనికి బాధపడేవారు. ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరాములు పేరును తీసేయడం దారుణం. అట్లయితే ఎన్టీఆర్ పేరును కూడా తీసేస్తారా? కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవ్ రెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి పేర్లను తొలగిస్తారా? తొలగించే దమ్ముందా సీఎం గారూ.. వాళ్లకు ఒక రూల్? పొట్టి శ్రీరాములుకు ఇంకో రూలా? సీఎంకు దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలి.

మద్రాస్ నుండి ఆంధ్రను వేరు చేయాలని మాత్రమే కోరిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. అంతే తప్ప తెలంగాణకు వ్యతిరేకం కాదే.... అట్లాంటి వ్యక్తిని అవమానించడం ఎంత వరకు కరెక్ట్? ఆర్యవైశ్య సమాజమంతా ఆగ్రహంతో ఉంది. హిందూ సమాజమంతా ఆలోచించాలి. ఈ దేశం కోసం పోరాటాలు చేసిన వాళ్లను, త్యాగాలు చేసిన వాళ్లను స్మరించుకోవడం, వారి విగ్రహాలు పెట్టి గౌరవించుకోవడం మన సంస్కారం. వారి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి రాబోయే తరానికి స్ఫూర్తిగా నిలుపుతాం. అట్లా కాకుండా అవకాశవాద రాజకీయాలు చేస్తూ మహనీయులను అవమానించడం ఏమాత్రం సరికాదు. స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తెరమరుగు చేయడం కరెక్ట్ కాదు. యధా రాజా...తథా ప్రజా. రాహుల్ గాంధీ తీరు కూడా అట్లనే ఉంది. ఆయన కూడా యూరప్ పోయి భారత దేశ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని కోరి దేశం పరువు తీసిండు..

ఇయాళ గోపి బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం సంతోషం. నాకు గ్రూపుల్లేవు. నాది ఒకటే గ్రూప్. బీజేపీ గ్రూప్. మోదీ గ్రూప్ మాత్రమే. మీరంతా అట్లనే ఉండాలి.

ఇయాళ పొద్దున్నే ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కలిశారు. ఆయనకు నేను చెప్పిన. “మిమ్ముల్ని మీ పార్టీ నాయకులే ఓడగొట్టారు... మమ్ముల్ని మా బీజేపీ కార్యకర్తలే గెలిపించారు”అని చెప్పిన. పోలింగ్ రోజు బీజేపీ కార్యకర్తలను చూసి కాంగ్రెస్ బెంబేలెత్తిపోయారు. బీఆర్ఎస్ అయితే పోటీ నుండే తప్పుకుంది.

సిరిసిల్ల కార్యకర్తలు పోరాట యోధులు. బీఆర్ఎస్ పాలనలో యువరాజు సిరిసిల్లకు వస్తుంటే అడుగడుగునా అడ్డుకుని ప్రజా వ్యతిరేక పాలనపై పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. ఆ భయానికే యువరాజు తాను వచ్చే ముందు బీజేపీ కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ లు చేసి జైలుకు పంపేటోడు. అయినా తెగించి కొట్లాడిన చరిత్ర బీజేపీ సిరిసిల్ల కార్యకర్తలదే... అధికారం ఉందని అరాచకాలు చేసే సంస్కృతి బీజేపీకి లేదు. నేను హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న. ఎక్కడైనా అరాచకంగా, అమర్యాదగా వ్యవహరించిన దాఖలాలున్నాయా? మనకు అధికారం శాశ్వతం కాదు... ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోయి...వారి సమస్యలను పరిష్కరించడమే మన బాధ్యత. సిరిసిల్ల పార్టీ నాయకులను నేను చెబుతున్నా... గతంలో ఏం జరిగిందో వదిలేయండి. గతం గత:. క్రమశిక్షణతో వ్యవహరించాలి. కలిసిమెలిసి ఉండాలి. అట్లా కాకుండా అసమ్మతి రాజకీయాలు చేస్తే కన్న తల్లికి ద్రోహం చేసినట్లే. వాటిని ఇకపై ఉపేక్షించే ప్రసక్తే లేదు. రాష్ట్రంలో బీజేపీకి మంచి వాతావరణం ఉంది. దయచేసి చెడగొట్టొద్దు. నేనే గొప్ప అని అనుకోవద్దు. బండి సంజయ్ లేకపోయినా పార్టీ నడుస్తది. బీజేపీ అండ లేకపోతే బండి సంజయ్ ను కూడా కుక్కలు కూడా దేకవనే సంగతిని గుర్తుంచుకోండి.

రాబోయేవి స్థానిక ఎన్నికలే. స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించాల్సిన బాధ్యత మాది. బీజేపీ స్ట్రాటజీ ఎట్లుంటదో మీకు తెలుసు. సెస్, ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల్లో ఎట్లా ఫైట్ చేసినమో మీకు తెలుసు. సెస్ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే... భయపెట్టి బెదిరించి బీఆర్ఎస్ గెలిచినట్లు అరాచకాలు చేసిన నీచ చరిత్ర బీఆర్ఎస్ దే. ఎవరెన్ని చేసినా ప్రజలు బీజేపీవైపే ఉన్నారు. ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా గెలుపు బీజేపీదే.

తెలంగాణను కాంగ్రెస్ శ్రీలంకలా మారుస్తోంది. రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలన కొనసాగుతోంది. 15 నెలల్లోనే లక్షన్నర కోట్ల అప్పు చేసి...ప్రజలపై భారం మోపుతోంది. రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు భారం మోపబోతున్నారు.

జీతాలివ్వడానికి, ప్రజలకిచ్చిన హామీలను పరిష్కరించడానికి పైసల్లేవంటున్నారు. కానీ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని తబ్లిగీ జమాతే వంటి సమావేశాలు నిర్వహిస్తోంది. సిగ్గుండాలే. 6 గ్యారంటీలను నెరవేరిస్తే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. రైతు భరోసా, రుణమాఫీ పైసలన్నీ ఇస్తేనే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలకు రూ.2500 ఇస్తేనే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. అవినీతిరహిత పాలన చేస్తే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. అట్లాకాకుండా అవినీతి, అరాచక పాలన చేస్తూ... ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బ్రాండ్ ఇమేజ్ పేరుతో లేనిపోని కార్యక్రమాలు నిర్వహిస్తే ఏ విధంగా ఇమేజ్ పెరుగుతుంది?

అప్పులు తీర్చడానికి భూములను అమ్మేయాలనుకుంటోంది. హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాలను వేలం వేసి భావి తరాలకు భూములు లేకుండా చేస్తోంది. కాంట్రాక్టర్ల వద్ద 20 శాతం కమీషన్లు దండుకుంటోంది.

కులగణన పేరుతో తెలంగాణ ప్రజల ఆస్తిపాస్తుల వివరాలను ప్రభుత్వం సేకరించింది. రహస్య సమాచారమంతా అందజేస్తే ఆ డేటాను అధ్యయనం పేరుతో అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టారు. ఇగ మనం బతుకతమా? అర్బన్ నక్సల్స్ చేతిలో మన డేటా పెడితే... తెలంగాణ ప్రజల ఆస్తిపాస్తులు భద్రంగా ఉంటాయా? దోపిడీకి గురవుతాయా? ఆలోచించాలి. ఇప్పటికే విద్యా కమిషన్ పేరుతో అర్బన్ నక్సల్స్ చేతిలో విద్యా వ్యవస్థను పెట్టి హింసను సృష్టించి తుపాకీ రాజ్యం చేయాలనుకుంటోంది. దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.

తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తోంది. ఇయాళ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతున్నయ్. రాష్ట్రం నయాపైసా ఇస్తలే. అయినా తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందని ఎదురుదాడి చేస్తున్నరు. అన్నీ మేమే ఇస్తే.. ఇగ మీరెందుకు? తప్పుకోండి. డబుల్ ఇంజన్ సర్కార్ తో తెలంగాణను ఎట్లా అభివృద్ధి చేస్తామో చేతల్లో చూపిస్తాం... తెలంగాణలోని ఏ గ్రామానికి కేంద్రం ఎన్ని నిధులిచ్చిందో... గ్రామాల వారీగా సమగ్ర వివరాలను అందజేస్తాం. గ్రామాల్లోకి కరపత్రాలు, ఫ్లెక్సీలు వేస్తాం. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే. రెండు పార్టీలు డ్రామాలాడుతున్నయ్. బీఆర్ఎస్ చేసిన స్కాంలో అరెస్ట్ కాకుండా కాపాడుతోంది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్, భూముల కుంభకోణం, కాళేశ్వరంసహా అన్ని స్కాముల్లో కేసీఆర్ కుటుంబం ఉందని తెలిసినా అరెస్ట్ చేయలే. కనీసం నోటీసులు కూడా ఇచ్చే దమ్ము లేకపాయె. కనీసం కేసీఆర్ ను విచారణకు పిలిచే దమ్ము లేకపాయె. ఎందుకంటే రెండు పార్టీలూ ఒక్కటే. బీజేపీ ఇమేజ్ ను దెబ్బతీసేందుకు కలిసి పనిచేస్తున్నయ్. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా ఆశ్చర్యం లేదు. ఏదేమైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. బీజేపీ అధికారంలోకి రాగానే వాళ్ల లెక్కలు తెలుస్తాం....

